


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

సోమవారం 09 జూన్ 2025

పేజీలు - 08


# ఉద్యోగులపై.. ఒత్తిడి?





**16 రకాల సర్వేలతో బెంబేలు.. ఆరునెలల క్రితం డేటా తిరిగి సేకరణ**

**ఓటీపీలు చెప్పేందుకు ఇష్టపడని జనం..**

**అధికారులు, ఉద్యోగుల్లో అసహనం.. ప్రస్తుతం యోగాంధ్రపై ఫోకస్**

**సచివాలయాల్లో అందుబాటులో ఉండని సిబ్బంది**

గుదిబండలా తయారైన సర్వేల కారణంగా రోజువారీ విధులకు కూడా ఆటంకం కలుగుతోందని సంబంధిత ఉద్యోగులు వాపోతున్నారు. ప్రజలు కూడా సచివాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ఉద్యోగులు అందుబాటులో ఉండటం లేదనే విమర్శలున్నాయి.

కడప బ్యూరో – మేజర్‌న్యూస్

ప్రభుత్వ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో వివిధ అంశాలకు సంబంధించి 16 రకాల సర్వేలు జరుగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తాజాగా చేపట్టిన యోగాంధ్ర సర్వే దగ్గర నుంచి పీ–4, ఆస్తి పన్ను పెంపు రీ–సర్వే, బర్త్, హౌస్ హోల్డ్స్ జియోట్యాగింగ్, ఈకేవైసీ, నిరుద్యోగుల గుర్తింపు, జాబ్, వర్క్ ఫ్రమ్ హోం, రేషన్ కార్డులపై, పెన్షన్ అర్హులపై, వలసలు తదితర అంశాలకు సంబంధించిన సర్వేలతో సంబంధిత ఉద్యోగులకు ఊపిరాడటం లేదు. లబ్దిదారుల ఇళ్ళ చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. ప్రతి దానికీ ఆధార్, ఫోన్ లింక్ ఉండటంతో ఓటీపీ కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఓటీపీలు చెప్పేందుకు చాలా మంది ప్రజలు ఇష్టపడటం లేదు. దీంతో వారికి సర్ధిచెప్పి సర్వేలు పూర్తి చేసేందుకు ఉద్యోగులు నానా పాట్లు పడుతున్నారు.

వార్త 2పేజీలో..

## భవిష్యత్తు తరాలకు.. దిక్సూచి యోగా



**యోగాతో సంపూర్ణ ఆరోగ్యం**

**జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 'యోగాంధ్ర - 2025'**

**కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్**

**కడప ప్రతినిధి – మేజర్‌న్యూస్ :** యోగా భవిష్యత్తు తరాలకు ఎలాంటి అనారోగ్య సమస్యలు దరిచేరకుండా ఓ అద్భుతమైన మార్గదర్శి, 'దిక్సూచి' లా పనిచేస్తుందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదని జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక పోలీస్ పెరే డ్ మైదానంలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏ.ఆర్, సివిల్, ఇతర విభాగాలు, ఏ.పి.ఎస్.పి అధికారులు, సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన 'యోగాంధ్ర – 2025' కార్యక్రమానికి జిల్లా ఎస్.పి ముఖ్య అతిధిగా విచ్చేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. విధుల్లో మానసిక ఒత్తిడికి గురయ్యే పోలీస్ సిబ్బంది అనా రోగ్య సమస్యలు రాకుండా యోగాను నిత్య జీవితంలో భాగంగా చేసుకుని సంపూర్ణ ఆరోగ్యం తో జీవించవచ్చని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో మానసిక దృఢత్వానికి ఉన్న ప్రాధాన్యత దృష్ట్యా యోగా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. పిల్లలకు మార్గదర్శిలా ఉండాలంటే ముందుగా మనం ఆరోగ్యంగా, మానసికంగా ధృడంగా ఉన్నప్పుడే సాధ్యమవుతుందని, ఆరోగ్యంపై దృష్టి సారించాలన్నారు. ప్రపంచ దేశాలన్నీ మన దేశంలో

.. మిగతా 2పేజీలో

## రోడ్డు ప్రమాదంలో ... ఖాజీపేట వాసి మృతి



**ఖాజీపేట, మేజర్‌న్యూస్ :** తల్లిదండ్రులకి చేదోడు వాదోడుగా ఉండాలని ఒకపక్క డిగ్రీ చదువుతూనే ఇంకో పక్క నౌకరీ చేసుకుంటున్న వ్యక్తిని మృత్యువు కాటేసింది. వివరాల్లోకి వెళితే ఖాజీపేట

..వార్త 2పేజీలో




**రూ. 8.4 కోట్లతో టీడ్కో ఇళ్లు మౌలిక సదుపాయాలు కల్పన**

**ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ప్రత్యేక చొరవ**

**మౌలిక సదుపాయాలకు పూర్తయిన టెండర్లు**

**మున్సిపల్ కమిషనర్ శేషఫణి**

**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** ఎర్రగుంట్ల మున్సిపల్ పరిధిలో నిర్మాణంలో ఉన్న టిడ్కో ఇళ్లలో మౌలిక సదుపాయాల నిమిత్తం రూ. 8.4 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ నిధులతో టీడ్కో ఇళ్లల్లో మౌలిక సదుపాయాలు నిమిత్తం పనులు శరవేగంగా జరుగుతూ ఉన్నాయని ఎర్రగుంట్ల మున్సిపల్ కమిషనర్ శేషఫణి తెలియజేశారు. పనులకు సంబంధించి టెండర్లు కూడా ప్రక్రియ పూర్తియిందన్నారు. కాలనీలో నీటి సదుపాయము కోసం ప్రత్యేక పైపులైను, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సదుపాయము, వాటర్ ట్యాంక్, నీటి సంపు , సిమెంట్ రోడ్లు తదితర పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు.

**ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ప్రత్యేక చొరవ**

ఇళ్లు లేని నిరుపేదలకు త్వరలో ఇల్లు ఇవ్వడానికి టీడ్కో ఇళ్లల్లో మౌలిక సదుపాల కల్పన కోసం జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ప్రత్యేక చొరవ చూపారు. అందులో భాగంగానే కూటమి ప్రభుత్వం ఏర్పడగానే సీఎం చంద్రబాబు నాయుడుతో మాట్లాడి ఎర్రగుంట్ల టిడ్కో ఇళ్లు రూ. 8.4 కోట్ల ప్రభుత్వ నిధులను మంజూరు చేయించారు. ఈ నిధులతో

.. మిగతా 2పేజీలో

## రాజధానిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హరిప్రసాద్



వార్త 4పేజీలో

# ఉద్యోగులపై ఒత్తిడి?

**కడప బ్యూరో - మేజర్‌న్యూస్ :** రకరకాల సర్వేలతో ప్రభుత్వ ఉద్యోగులు పని వత్తిడితో కుంగిపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వివిధ అంశాలకు సంబంధించి 16 రకాల సర్వేలు జరుగుతున్నాయి. ఈ సర్వే పని అంటేనే అధికారులు, ఉద్యోగులు హడలెత్తిపోతున్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తాజాగా చేపట్టిన యోగాంధ్ర సర్వే దగ్గర నుంచి పీ-4, ఆస్తి పన్ను పెంపు రీ-సర్వే, బర్త్ సర్టిఫికెట్ సర్వే, హౌస్ హెూల్డ్స్ జియోట్యాగింగ్ సర్వే, ఈకేవైసీ సర్వే, నిరుద్యోగుల గుర్తింపు, జాబ్ ఇష్టం ఉందా లేదా వర్క్ ఫ్రమ్ హెూం సర్వే, ప్రస్తుత డోర్ నెంబర్‌లో నివాసం ఉంటున్నారా? లేదా? అనేదానికి హౌస్ హెూల్డ్ సర్వే, అలాగే ఇక్కడ నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారు ఎవరు, వారెంత మంది ఉన్నారు, ఎపిలోనే ఉన్నారా లేదా ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాలకు వెళ్లారా అనే అంశాల ఆధారంగా చేపట్టిన సర్వే ఉద్యోగులకు ఊపిరాడనీయడంలేదు. అలాగే ఆధార్‌లో లేని పిల్లల నమోదు, 15-16 సంవత్సరాల యువతకు యోగా ఇష్టంగా ఉందా లేదా అనే అంశంపై సర్వే, ఇదే రీతిలో వెల్ఫేర్, పోలీసు ఇలా ప్రతి విభాగానికి, అలాగే వేర్వేరు అంశాలకు సంబంధించిన 16 రకాల సర్వేలు చేయాలని ప్రభుత్వం పురమాయించింది. ప్రతి దానికీ ఆధార్, ఫోన్ లింక్ ఉండటంతో ఓటిపీ కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి దానికీ ఓటీపీ ఇవ్వాదొని స్వయంగా ప్రభుత్వమే ప్రజలకు చెబుతుంటే... మరోవైపు ప్రజల వద్దకు వెళ్లి ఆయా సర్వేలకు సంబంధించి సచిలయాల సిబ్బంది ఓటీపీ అడుగుతున్నారు. ప్రజలకు కలుగుతున్న పలు సందేహాలతో ఓటీపీ చెప్పడానికి ఇష్టపడడంలేదని ఉద్యోగులు వివరిస్తున్నారు. ఈ సందర్భంలో ప్రజలకు సర్ధిచెప్పి సర్వేలు పూర్తి చేసేందుకు ఉద్యోగులు నానా పాట్లు పడుతున్నారు. నగరాభివృద్ధి, ప్రజల సంక్షేమం, వివిధ పథకాలు, వాటి అమలు ఇలా నిత్యజీవితంలో ప్రజలకు అవసరమైన వాటి అమలును విస్మరిస్తూ.. వివిధ రకాల సర్వేల్లో అధికార యంత్రాంగం మొత్తం నిమగ్నమైంది. అభివృద్ధి పనులకు నిధులు లేకపోడం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి మంజూరు కావాల్సిన వందల కోట్ల నిధులు పెండింగ్ లో ఉండడం, కొత్త రేషన్‌కార్డులు, పెన్షన్లు, ఫీజు రియంబర్స్‌మెంట్, అమ్మఒడి, మహిళలకు ఆర్థిక సాయం, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాల అమలుకు నిధుల కొరత కారణంగా ప్రభుత్వం అనేక సర్వేలతో కాలయాపన చేస్తోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఆరునెలల క్రితం చేసిన సర్వే, డేటాను కాదని తిరిగి సర్వే చేయాలని పలు అంశాల్లో ప్రభుత్వం ఆదేశించడంతో ఉద్యోగుల్లో అసహనం కనిపిస్తోంది. దీని ఫలితంగా విధులకు రావాలంటేనే అయిష్టతగా ఉంటోందని, కొన్ని సందర్భాల్లో ఆందోళన చెందాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని ఉద్యోగులు అంటున్నారు. క్షేత్రస్థాయిలో పని చేస్తున్న ఉద్యోగులు తీవ్ర ఆందోళన, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో సాధ్యాసాధ్యాలను, వాటి వలన ఎంత వరకు లాభ నష్టం అనేది పట్టించుకోకుండా ప్రభుత్వం ఆదేశించింది... మీరు చేయాల్సిందే, ఆరు నూరైనా... సర్వే పూర్తి కావాల్సిందే అనే పద్ధతిలో ఆయా విభాగాల ఉన్నత స్థాయి అధికారులు హుకుం జారీ చేస్తున్నారు. ప్రస్తుతం 'యోగాంధ్ర' సర్వే జరుగుతోంది. నగర పాలక సంస్థ ఉద్యోగుల దగ్గర నుంచి ఆయా సచివాలయాల ఉద్యోగుల వరకు గడిచిన 14 రోజుల నుంచి రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న 'యోగాంధ్ర' కార్యక్రమాన్ని విజయవంతం చేసే దానిలో బిజీగా ఉన్నారు. ప్రతి డివిజన్‌లో, మండల కేంద్రం లో యోగా సెంటర్లను ఏర్పాటు చేయడం, దానికి ఔత్సాహికులను రప్పించేలా చేయడం, రోజూ వారితో యోగా చేయించడం, వారిలో కొందరికి శిక్షణ ఇచ్చి తద్వారా వారితోనే మళ్లీ మరికొందరితో యోగా చేయించడం, బాగా నేర్చుకున్న వారిని గుర్తించి, మొదటి, ద్వితీయ బహుమతులు ఇవ్వడం వంటివి చేయాల్సి ఉంది. ప్రస్తుతం అన్ని శాఖల్లో ఉద్యోగులు దీనిపైనే దృష్టి సారించారు. ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలు మంచివే అయినా వరుసగా జరుగుతున్న వీటితో ఉద్యోగులపై పని ఒత్తిడి పెరిగిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## రోడ్డు ప్రమాదం లో ఖాజీపేట వాసి మృతి

(మొదటి పేజీ తరువాయి)

మండలం చెముళ్లపల్లి గ్రామానికి చెందిన కైపు సుబ్బరాయుడు అనే వ్యక్తి ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నారు. ఇతనికి నలుగురు సంతానం ఇరువురు కుమారులు ఇరువురు కుమార్తెలు. అందులో పెద్ద వాడు కైపు నాగేంద్ర ప్రసాద్. నాగేంద్ర ప్రసాద్ చిన్ననాటి నుండి తల్లి దండ్రుల కష్టాన్ని గమనిస్తూ పెరిగారు. ప్రస్తుతం డిగ్రీ చదువుతూ తల్లి దండ్రులకు ఆర్థికంగా చేదోడు వాదోడుగా ఉండేందుకు ఒక ప్రైవేట్ ట్రావెల్స్‌లో క్లీనర్‌గా పనిచేస్తున్నాడు. శనివారం నాడు తాను పనిచేస్తున్న ట్రావెల్స్‌లోని బస్సులో చిత్తూరు నుండి హైదరాబాద్‌కి బయలుదేరారు. కర్నూలు సమీపంలోకి రాగానే వేగంగా వెళ్తున్న బస్సు ముందు వెళ్తున్న వాహనాన్ని దాటే క్రమంలో డ్రైవర్ పక్కన కూర్చున్న క్లీనర్ నాగేంద్ర ప్రసాద్ నియంత్రణ కోల్పోయి బస్సు ముందుభాగాన ఉన్న అద్దం మీదపడి అద్దం పగిలి బస్సు కింద పడి అక్కడికక్కడే మృతిచెందాడు. చేతికి అంది వచ్చిన కొడుకు మరణించటంతో ఆ తల్లిదండ్రుల ఆవేదన, బాధ వర్ణనాతీతం. గ్రామస్థులతో కలివిడిగా ఉంటున్న వ్యక్తి మరణించడంతో గ్రామస్థులు సైతం విషాదంలో మునిగారు.

## త్వరలో లబ్ధిదారులకు టీడ్కో ఇల్లు కేటాయింపు

(మొదటి పేజీ తరువాయి)



ప్రస్తుతం పనులు జరుగుతున్నాయి. ఈ పనులను మున్సిపల్ కమిషనర్ శేషఫణి నిత్యం పర్యవేక్షణ చేస్తూ ఉన్నారు. 2017 సంవత్సరంలో అప్పుడే ముఖ్యమంత్రి చంద్రబాబు హయాంలో అప్పటి, ప్రస్తుత ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి స్థలమును రైతుల వద్ద నుంచి కొనుగోలు చేయించారు. తర్వాత వచ్చిన ప్రభుత్వం హయాంలో టీడ్కో ఇళ్లు పనులు పూర్తి అయినది. అయితే 2019 ఎన్నికలు జరిగిన కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన, ఆ వెంటనే ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి లబ్ధిదారులకు ఇల్లు కేటాయింపు చేయడానికి మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రత్యేక చొరవ చూపారు. సుమారు 1550 మంది లబ్ధిదారులకు ఇల్లు కేటాయించారు.

**జులై ఆగస్టు నెలలో లబ్ధిదారులకు ఇల్లు కేటాయింపు**

ఎర్రగుంట్ల మున్సిపల్ పరిధిలో టీడ్కో ఇళ్లు లబ్ధిదారులకు జులై చివర కానీ, ఆగస్టు నెలలో గాని ఇల్లు కేటాయిస్తామని కమిషనర్ శేషఫణి తెలియజేశారు. ప్రస్తుతం మౌలిక సదుపాయాలు కల్పన శరవేగంగా జరుగుతుందన్నారు. లబ్ధిదారుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ కూడా పూర్తికావస్తుందన్నారు. ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవడం వలన ప్రభుత్వం నుంచి రూ.8.4 కోట్ల రూపాయలు నిధులు వచ్చాయన్నారు. ఆ నిధులతో పనులు చేయిస్తున్నట్లు తెలియజేశారు. పనులను ప్రతినిత్యం పర్యవేక్షణ చేస్తున్నామని ఆయన తెలిపారు.

# భవిష్యత్తు తరాలకు.. దిక్సూచి యోగా






(మొదటి పేజీ తరువాయి)

పుట్టిన యోగాను ఆచరిస్తున్నారని ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి గారు గుర్తు చేశారు. ఆయుష్ విభాగం నుండి హాజరైన యోగా శిక్షకులు ప్రసాద్, జ్యోతిలకు జిల్లా ఎస్.పి పోలీస్ శాఖ తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ బి.రమణయ్య, స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి ఎన్.సుధాకర్, కడప డి.ఎస్.పి ఏ.వెంకటేశ్వర్లు, ప్రొద్దుటూరు డి.ఎస్.పి పి.భా వన, మైదుకూరు డి.ఎస్.పి రాజేంద్రప్రసాద్, పులివెందుల డి.ఎస్.పి బి.మురళి నాయక్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు దారెడ్డి భాస్కర్ రెడ్డి, ఆర్.పురుషోత్తం రాజు, ఆర్.ఐ లు ఆనంద్ రెడ్డి, శ్రీశైల రెడ్డి, టైటస్, శివరాముడు, జిల్లాలోని సి.ఐ లు, ఎస్.ఐలు, ఏ.ఆర్, సివిల్, ఇతర విభాగాల సిబ్బంది, ఏ.పి.ఎస్.పి లెవెన్త్ బెటాలి యన్ సిబ్బంది, ఆయుష్ డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్ డా.మురళి, మండల కో-ఆర్డినేట ర్ డా.హయత్, ప్రోగ్రాం మేనేజర్ పి.సుమంత్, తదితరులు పాల్గొన్నారు.

**మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ..**

జిల్లాలో మాదక ద్రవ్యాల నిరోధానికి తమ వంతు క్రియాశీల పాత్ర పోషిస్తామని పోలీస్ అధికారులు, సిబ్బంది, ఇతర విభాగాల సిబ్బందితో జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ప్రతిజ్ఞ చేయించారు. ఆదివారం పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లోని యోగాంధ్ర వేదికపై ఈగల్ (ఎలైట్ యాంటి-నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్ఫోర్స్ మెంట్ ) ఆధ్వర్యంలో రూపొందించిన అవగాహన పోస్టర్లను ప్రదర్శిస్తూ "మాదక




ద్రవ్యాల అక్రమ రవాణా మరియు దుర్వినియోగంపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని, డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణామాలు గురించి సంపూర్ణ అవగాహన కలిగి ఉండి నాతోపాటు ఏ ఒక్కరూ డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు చేసే వ్యక్తుల సమాచారాన్ని పోలీసులకు తెలియచేస్తానని డ్రగ్స్ రహిత జీవన శైలిని అనుసరిస్తానని, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేయుచున్నాను.

## రక్తపోటును నియంత్రించే పనస...!



**కమలాపురం, మేజర్‌న్యూస్:** నేటిపోటీ ప్రపంచంలో చిన్నపిల్లల నుంచి ఉద్యోగులు, గృహిణులు తేడా లేకుండా అందరూ పరుగులు తీస్తూ కాలంతో పోటీ పడుతున్నారు. దీని ఫలితం అందరికీరక్తపోటు (బ్లడ్ ప్రసర్ - బీపీ). ఒక్క సారి ఇది శరీరంలోకి వచ్చినట్లైతే జీవితకాలమంతా వదలదు. అయితే పనస పండు తినడం వల్ల కొంత మేరకు రక్తపోటు కంట్రోల్ అవు తుందని వైద్యులు తెలుపుతున్నారు. పనస పండులో పొటాషియం సమృద్ధిగా లభిస్తుందని, పొటాషియం రక్త ప్రవాహ వేగాన్ని తగ్గిస్తుందని, తద్వారా రక్తపోటు అదుపులో ఉంటుందని పేర్కొంటు న్నారు. రోజు పనస పండును తిన్నట్లైతే ఫలితం కనిపిస్తుందని తెలుపుతున్నారు.

## మలిరెడ్డి వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి



**దువ్వూరు, మేజర్‌న్యూస్:** దువ్వూరు మండలం నీలాపురం గ్రామానికి చెందిన మలిరెడ్డి నారాయణరెడ్డి కుమార్తె భార్గవి, శ్రీనివాస్ రెడ్డిల వివాహం ఆదివారం గుడిపాడు గ్రామంలోని కొత్త రామాలయంలో జరిగింది. ఈ వివాహ వేడుకలకు మైదుకూరు మాజీ శాసనసభ్యులు, వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ అష్టకం శిక్షణా కమిటీ చైర్మన్ శెట్టిపల్లె రఘురామి రెడ్డి, రాష్ట్ర పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ రాజ్యసభ సభ్యులు నరెడ్డి తులసి రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి , మండల వైఎస్‌ఆర్సిపి కన్వీనర్ ఇరగం రెడ్డి శంకర్ రెడ్డి, నీలపురం సర్పంచ్ పల్లె రామయ్య, ముడుమాల శివశంకర్ రెడ్డి, మారెళ్ళ రాజశేఖర్ రెడ్డి, ఇరగంరెడ్డి పద్మనాభరెడ్డి, ముడు మాల మహానందిరెడ్డి, నరసింహాయ్యశెట్టి, కోట మోహన్‌రెడ్డి, నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# చివరి రోజుకు చేరుకున్న భాగవత సప్తాహం



లింగాల మేజర్ న్యూస్ : లింగా ల మండలంలో అంబకపల్లి గ్రామంలో శ్రీ అవధూత ఆవుల స్వామి ఆలయంలో ఆదివారం చివరి రోజు కొనసాగుతున్న బావతో సప్తాహం శ్రీ ఆవల స్వామి ఆల యంలో మంత్రపుష్పం నిర్వహిం చారు. ఆలయం చుట్టూ కలశ ప్రదర్శన జరిగింది. భాగవత పండి తులకు శాలువాలు కప్పి సత్కరిం చారు. పులివెందుల భాగవత భక్త సమాజం నిర్వ హణలో అంబకపల్లి గ్రామస్తుల దాతల సహాయ సహకా రంతో విజయవంతంగా కొనసాగింది. అనంతరం అమ్మకపల్లి గ్రామస్తులకు భాగ వత సమాజం కార్యవర్గం వారు సప్త హా పఠనం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కృష్ణం వందే జగద్గురుం ఓం నమో భగవతే వాసు దేవాయ అని ఈ కార్యక్రమం ముగించారు. భాగవత పఠనం ముగింపు సందర్భంగా అమ్మకు పల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించే కలశ పూజ, భజన కార్యక్రమాలు ఏర్పాటు చేశా మని ప్రతి హిందువు తప్పకుండా పాల్గొనాలనికోరుకుంటున్నామన్నారు. కార్య క్రమంలో భాగవత సప్తాహ పండితులు చుట్టుపక్కల గ్రామాల పెద్దలు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు రూ.30 వేలు వితరణ



ఎర్రగుంట్ల మేజర్ న్యూస్ యర్ర గుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చదివిన పూర్వ విద్యార్థులు (1975-76 బ్యాచ్ ) 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న పాఠశాల అభివృద్ధి కోసం 30000 నగదును అందజేశారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యా యులు రామాంజనేయరెడ్డి తెలియ జేశారు .ఆదివారం ఆ పూర్వ విద్యార్థులందరూ సన్నపు రెడ్డి సూర్య నారాయణ రెడ్డి తోటలో సమావేశంను ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులందరు కలసి పాఠశాల ప్రహరీ గోడలపై దేశ నాయకుల, శాస్త్రవేత్తలు, సంఘ సంస్కర్తల చిత్రాలను వేయుటకు గాను రూ.30 వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ప్రధా నో పాధ్యాయులు పూర్వ విద్యార్థులకు ధన్యవా దాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు చంద్ర ఓబులరెడ్డి, పూర్వ విద్యార్థులు సూర్య నారాయణ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, లక్ష్మి రెడ్డి, అన్వర్, మల్లారెడ్డి, శ్రీనివాస మూర్తి, వాసుదేవరెడ్డి, ఇతరులు పాల్గొన్నారు.

# ఏ ఘన కార్యం చేశారని విజయోత్సవ ర్యాలీలు

## ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: ఏడాది పాలనలో టిడిపి కూటమి పార్టీలు ఏ! ఘన కార్యం చేశారని విజయోత్సవ ర్యాలీలు చేపడుతున్నారని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి అన్నారు. ఆది వారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తేన సందర్భంగా ఈనెల 12న, 175 అసెంబ్లీ నియోజకవర్గాలలో విజయోత్సవ ర్యాలీలు నిర్వహించాలని నిర్ణయించడం హాస్యాస్పదమన్నారు. కేవలం ఒక ఏడాదిలోనే ఒకటి న్నర లక్షల కోట్ల రూపాయలు అప్పు చేసి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసినందుకా? విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో రూ. 15, 480 కోట్లు అదనపు భారం వినియోగ దారుల మీద మోపి వీర బాదుడు బాధినం దుకా? మండలానికి నాలుగు మద్యం షాపు లు, నలభై బెల్టు షాపులు అన్నట్లు మద్యం పాలసీని చేసి ఇంటికొక త్రాగుబోతును తయారు చేస్తున్నందుకా? రాష్ట్రాన్ని మద్యాం ధ్ర ప్రదేశ్‌గా తయారు చేసినందుకా? అంటూ ప్రశ్నించారు. నిరుద్యోగ భృతి, తల్లికి వంద నం, అన్నదాత సుఖిభవ, ఆడబిడ్డ నిధి అమలు చేయకుండా మోసగించునందుకా? ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామని అమలు చేయనందుకా? అని తులసిరెడ్డి సూటిగా ప్రశ్నించారు. విజయోత్సవ ర్యాలీలు చేసుకునే అర్హత టిడిపి కూటమి పార్టీలకు ఏ మాత్రం లేదని తేల్చి చెప్పారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం





పులివెందుల మేజర్ న్యూస్ ప్రతి మనిషి జీవితంలో యోగ చేయడం వలన సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని యోగ గురుజి వెంక ట్రామిరెడ్డి పేర్కొన్నారు ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం మున్సి పల్ కార్యాలయం ఆవరణలో యోగాంధ్రలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం మేరకు కలెక్టర్ ఆదేశాల మేరకు సీనియర్ సిటిజన్స్ 75 సంవత్సరాలు పైబడిన వారికి యోగాసనాల గురించి వారి ఆరోగ్యం మానసిక ప్రశాంతతకు లబ్ధి చేకూరుటకు రోజు యోగాసనాలు వేయ డం ద్వారా ప్రతి మనిషికి ప్రశాంతత లభిస్తుందని యోగా గురువు వెంకట్రామిరెడ్డి తెలిపారు. అందుకుగాను వచ్చిన వయోవృద్ధులకు కొన్ని ఆసనాలను మెడిటేషన్ ప్రాణాయామం ఆసనాలను వేయించడం జరిగినది. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాముడు ఆర్ఓ మునికుమార్ మున్సిపల్ సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

## డీఆర్వో విశ్వేశ్వరనాయుడు

కడప ప్రతినిధి - మేజర్ న్యూస్ ప్రజా సమస్యల పరి ష్కారానికి ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించిన మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని డీఆర్వో విశ్వేశ్వర నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని డీఆర్వో కోరారు.

**సభాభవన్‌లో పిజిఆర్ఎస్ నిర్వహణ..**

ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను ఈ సోమవారం సభాభవన్ లో నిర్వహిస్తున్నట్లు డీఆర్వో విశ్వేశ్వర నాయుడు తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్ సైట్ నందు వారి అర్జీలు నమోదు చేసు కోవచ్చును. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్య క్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో నిర్వ హిస్తామన్నారు. అర్జీదారులు తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించు కోవచ్చునన్నారు

**డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం**

డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9.30 నుండి 10 గంటల వరకు జరుగుతుందన్నారు. ప్రజ లు 08562-244437 ల్యాండ్ లైన్ నెంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# మరోసారి ఘనత సాధించిన ఎస్.కె విద్యా సంస్థల విద్యార్థులు

కలసపాడు మేజర్ న్యూస్ 2025 సంలో మేలో జరిగిన ప్రథమ సంవత్సరం ఇంటర్మీడియట్ ఇంప్రూవ్మెంట్ పరీక్షల్లో కలస పాడు మండలంలోని ఎస్.కె జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించారు ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభా గంలో 470 మార్కులకు గాను వి.లక్ష్మి 465 ఎల్ పద్మాంజలి 465 డి కరిష్మా 463 టీఎల్ వైష్ణవి 462 ఎస్ సానియా 461 సాధించగా ఎం సిద్దేశ్వరి 454 పి భావన శ్రీ 453 మార్కులు సాధించారు మండ లానికి కీర్తిని సంపా దించారు ఇలాంటి ప్రతిభను కనబరిచిన విద్యా ర్థులకు విద్యాసంస్థల చైర్మన్ అఫ్రోజ్ షేక్ సిఏఓ షేక్ హెచ్ఎం ఖాద్రి ఏఓపి వెంకట్ రెడ్డి కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

# సిపిఎం కార్యకర్తలు సైదాంతిక స్థాయిని పెంచుకోవాలి

## సమాజ అభివృద్ధికి పోరాటాలే దిక్సూచి




కడప సిటీ మేజర్ న్యూస్ 2025 జూన్ 8వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు కడప స్థానిక ఉపాధ్యాయ భవన్ నందు కామ్రేడ్ వి.అన్వేష్ ప్రిన్సిపాల్ గా వ్యవహరించగా, సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ.రామ్మోహన్, వి.మనోహర్ ఆధ్వర్యంలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం కడప జిల్లా స్థాయి "శాస్త్రీయ రాజకీయ శిక్షణ తరగతులు" కడప నగరంలో ఉపాధ్యాయ భవన్ నందు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణ తరగతులకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర కమిటీ సభ్యులు, సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ దడాల సుబ్బారావు గారు ప్రారంభ ఉపన్యాసం చేస్తూ... ఇవాళ పెట్టుబడిదారి సమాజంలో దోపిడీలను, పెత్తందారులను, దుర్మార్గాలను, అన్యాయా లను ప్రశ్నించాలంటే సిపిఎం కార్యకర్తలు సైదాంతిక, రాజకీయ, సామాజిక స్పృహ స్థాయిని తప్పనిసరిగా పెంచుకోవాలని సిపిఎం కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జనతా ప్రజాతంత్ర విప్లవ వ్యూహం, ఎత్తుగడలు , విప్లవ దశలు ,పార్టీ కార్యక్రమం, దశ, దిశలు వంటి వాటిపై పార్టీ కార్యకర్తలు పూర్తిస్థాయిలో తెలుసుకోవాలని తెలిపారు. ఆనాడు బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టులు ఐక్యంగా విరోచిత పోరాటం నిర్వహించారని ఆయన అన్నారు. జమీందారులకు, భూస్వాములకు, ఆర్థిక, సామాజిక, మానసిక దోపిడీలకు వ్యతిరేకంగా ఆనాడు పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించి, ప్రజా చైతన్యంతో, ప్రజా తిరుగుబాటులతో లక్షలాది ఎకరాలు దున్నేవానికి భూ పంపిణీ చేశారని ఆయన తెలిపారు. పెట్టుబడిదారి సమాజంలో పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలు, మతోన్మాద శక్తులను ఎదుర్కోవాలంటే సిపిఎం కార్యకర్తలకు ఉక్కు క్రమశిక్షణ కలిగి ఉండాలని, అలవర్చుకోవాల్సిన ఆవశ్యకతను గుర్తు చేశారు. శిక్షణ తరగతుల కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కె.శ్రీనివాసులు రెడ్డి , బి.దస్తగిరి రెడ్డి, కె.సత్యనారాయణ , కే.శ్రీనివాసులు కడప నగర కమిటీ సభ్యులు కుమార్ స్వామి రెడ్డి, చంద్రారెడ్డి, శివరాం, వెంకటేశ్వర్లు, ప్రజా సంఘాల నాయకులు వి.శివకుమార్, జి.సునీల్ కుమార్, చిన్ని, రాహుల్ మండల కమిటీల సభ్యులు, కార్యదర్శులు, పార్టీ శాఖ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామంలో నవ్వుల్...పువ్వుల్..!



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** కడప శిల్పారామంలో ఆదివారం సాయంత్రం 6 గంటల నుండి ఏడు గంటల వరకు సందడి నెలకొంది. ప్రముఖ కామెడీ షో జబర్దస్త్ కళాకారులు నవ్వుల్ ...పువ్వుల్ పూయించారు.స్థానిక సాంస్కృతిక కళా వేదిక పైన జబర్దస్త్ లోని రన్నింగ్ రాజు, హర్షిత వారి కామెడీ స్కిట్‌లతో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించారు. అనంతరం రాత్రి 7 గంటల నుంచి 8. 30 నిమిషాల వరకు కడప నగరానికి చెందిన అఖిల్ డాన్స్ మాస్టర్ తమ విద్యార్థులతో హిందీ పాటలతో ప్రేక్షకులు ఎంతగానో అలరించారు. విద్యార్థులు పాటలకు అనుగుణంగా చక్కగా నర్తించారు. ఈ కార్యక్రమం శిల్పారామం పరిపాలన అధికారి ఎస్.కృష్ణ ప్రసాద్ పర్యవేక్షణలో నిర్వహించారు.నగర నలుమూలల నుంచి పెద్ద ఎత్తున ప్రజానీకం సాంస్కృతిక కార్యక్రమాలు చూసేందుకు తరలివచ్చారు.

## అమరావతి పై అక్కసు ఎందుకు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** అమరావతి పై అక్కసు ఎందుకని టిడిపి మహిళా కౌన్సిలర్లు ప్రశ్నించారు. ఆదివారం స్థానిక నెహ్రూరోడ్డు లోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన వారు విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఎంతో ఘన చరిత్ర కలిగిన అమరావతి పై మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి స్వంత మీడియా ఛానల్ డిబేట్ లో అసభ్యకర పదజాలమైన వ్యాఖ్యలు కృష్ణంరాజు అనే వ్యక్తి చేయడం వెనుక జగన్ మోహన్ రెడ్డి హస్తం వుందని అనుమానం వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో చాలామంది ప్రజలు ముఖ్యంగా మహిళలు ఈ రాజధానిని కోరుకోవడంతోనే మూడు రాజధాని పేరుతో 5 సంవత్సరాలు కాలయాపన చేసిన వైసీపీ ని సాగనంపి కూటమికి అధికారం కట్టబెట్టారని వివరించారు. ఈ వ్యాఖ్యలు అమరావతి ప్రాంతంలో నివసించే బడుగు, బలహీన వర్గాల ప్రజలకే కాక అమరావతి రాజధానిగా కోరుకునే మహిళందరిపై దూషణగా భావిస్తున్నామని తెలిపారు. వెంటనే మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఈ విషయంలో క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మహిళలతో కలిసి నిరసన వ్యక్తం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మహిళా కౌన్సిలర్లు గాజుల శివ లక్ష్మి, చింతకుంట సరిత, మోతుకూరు జయలక్ష్మి పాల్గొన్నారు.


## నేడు సచివాలయ పరిధిలోని యోగాంధ్ర పై అవగాహన ర్యాలీ

### ఎంపీడీవో హరికృష్ణ

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :**

నేడు మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలోని గ్రామాలలో యోగాంధ్ర పై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఇన్చార్జి మండల అభివృద్ధి అధికారి హరికృష్ణ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దువ్వూరు మండల పరిధిలోని 15 సచివాలయాల యోగేంద్ర 2025 పై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో హరికృష్ణ తెలిపారు. కావున ఆయా సచివాలయ పరిధిలోని సంబంధిత అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు హాజరుకావాలని ఆయన తెలిపారు

## తెలుగు మాధ్యమ పాఠశాలలను నడపడమే రామోజీరావుకు ఘనమైన నివాళి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** తెలుగు మాధ్యమ పాఠశాలలను నడపడమే రామోజీరావుకు ఘనమైన నివాళి అని తెలుగు భాష పరిరక్షణ సంఘం అధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి అన్నారు. స్థానిక శ్రీరాముల పేటలోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో ఆదివారం ప్రముఖ పాత్రికేయులు రామోజీ రావు ప్రథమ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి రామోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలుగు భాష పరిరక్షణ సంఘం అధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ రామోజీరావు సిని, సాహిత్య, పత్రిక, వ్యాపార రంగాల్లో తనదైన ముద్ర వేశారు. ఉషాకిరణ్ మూవీస్ ద్వారా సందేశాత్మక చిత్రాలను నిర్మించారు. తెలుగు భాషా వ్యాప్తికి ఘననీయమైన సేవ చేశారు. అంతటితో తృప్తి చెందక తెలుగువెలుగు,బాలభారతం మాసపత్రికలను నడిపి తెలుగు భాషాభిమానుల, విద్యార్థుల అభిమానాన్ని చూరగొన్నారు. 2018సంవత్సరంలో మేము చేసిన విన్నపంతో భాషోపాధ్యాయుల ఉన్నతీకరణకు నాటి ముఖ్యమంత్రి చంద్రబాబుకు లేఖ రాశారని గుర్తుచేసుకున్నారు. తెలుగు మాధ్యమం పాఠశాలలను నడపడమే రామోజీరావుకు ఘనమైన నివాళి అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర భాషోపాధ్యయ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు అంకాల్ కొండయ్య, కడప జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు కపన రమణ, రాయలసీమ వ్యాయామ శిక్షణ కళాశాల అధ్యాపకులు డాక్టర్ పంజగల మధుసూదన్ బాబు, ఉపాధ్యాయులు సాయి కుమార్, రామోజీ అభిమానులు ఒంటేరు భాస్కర్ రెడ్డి, షేక్షావలి, కొండా తదితరులు పాల్గొన్నారు.

## ఆటోను ఢీ కొన్న లారీ వ్యక్తి మృతి



**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** మైదుకూరు - నెల్లూరు జాతీయ రహదారి లోని అరవింద పైపుల ప్యాక్టరి దగ్గర ఆదివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మైదుకూరులో జరుగుతున్న వివాహ వేడుకలలో పాల్గొనుటకు ఉప్పుగుంటపల్లి గ్రామానికి చెందిన యాంపర్ల చిన్న వెంకట సుబ్బయ్య (68) గుడ్డివిరయ్య సత్రం నుండి మైదుకూరుకు ఆటోలో వస్తున్న సందర్భంగా అరవింద పైపుల ప్యాక్టరీ దగ్గరికి రాగానే వెనకవస్తున్న క్యాంబర్ ఏడమ వైపునుండి క్రాస్ చేసి ముందుకు వెళ్లగా మైదుకూరు నుండి బద్వేల్ వైపు వెళ్తున్న లారీ క్యాంబర్‌ను ఢీ కొని దానిని తోసుకుంటూ వెనక నిలబడి ఉన్న ఆటోను ఢీ కొనడంతో ఆటోలో ఉన్న వెంకటసుబ్బయ్య లారీ ముందు టైర్ క్రిందపడి అక్కడికి అక్కడే మృతి చెందినట్లు తెలిపారు.పోలీసులు కేసు నమోదు ధర్యాప్తు చేపట్టారు.

## రాజధానిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**కడప రూరల్, మేజర్‌న్యూస్:** ఆంధ్ర రాష్ట్ర రాజధాని అమరావతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి బి.హరిప్రసాద్ డిమాండ్ చేశారు. హరి టవర్స్ లో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కలల రాజధాని అయిన అమరావతి ప్రాంతం పై విషం కక్కుతూ అనుచిత వ్యాఖ్యలు చేసిన పాత్రికేయులు కొమ్మినేని కృష్ణంరాజు లను కఠినంగా శిక్షించాలని వారు పాత్రికేయ వృత్తికే కలంకమని ఆ పత్రి కను, మీడియాను ప్రజలందరూ బహిష్కరించాలని పిలుపునిచ్చారు. ఎంతో పవిత్రమైన ప్రాంతాన్ని రాజధానిగా చేయడానికి మహిళలు ఎంతో కష్టపడ్డా రని ఎన్నో అవమానాలకు దాడులకు కేసులకు గురి అయ్యారని, అటువంటి మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని మనుషులను ఏమనాలో అర్థం కావడంలేదని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. వేశ్యల రాజధాని కాదని అది ముమ్మాటికీ దేవతల రాజధాని అని అన్నారు వైసిపి పార్టీ కానీ పత్రిక ఛానల్ ముందు నుండి రాజధానిపై విషం కక్కుతున్నారని ప్రజలు వారిని 11 సీట్లకు పరిమితం చేసినా, ఇంకా బుద్ధి రాలేదని అటువంటివారిని రాష్ట్రం నుండి తరిమి తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు పవిత్రమైన పాత్రికే య వృత్తిలో ఉంటూ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ప్రోత్సహించడం సిగ్గుచేటని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బండి బాబు, గంధం ప్రసాద్, అమీర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## గీతాంజలి హైస్కూల్ నూతన భవనానికి మారడం శుభ పరిణామం

### ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి

### విద్యతో పాటు విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత


### గీతాంజలి హైస్కూల్ చైర్మన్ శ్రేయారెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** గీతాంజలి హైస్కూల్ నూతన భవనానికి మారడం శుభ పరిణామమని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి తెలిపారు. స్థానిక బుద్దాయపల్లె దర్గా సమీపంలో నిర్మించిన గీతాంజలి హైస్కూల్ నూతన భవనాన్ని ఆదివారం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, జమ్మలమడుగు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ చదిపిరాళ్ళ భూపేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు పాఠశాల చైర్మన్ శ్రీయా రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పాఠశాల వ్యవస్థాపకులు శివ రామిరెడ్డి, చైర్మన్ శ్రీయా రెడ్డి మాట్లాడుతూ విద్యతో పాటు విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. తమ పాఠశాల 21వ వార్షికోత్సవం సందర్భంగా నూతన, స్వంత భవనంలోకి పాఠశాల మారడం, ఎమ్మెల్యే, తదితరుల చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసుకోవడం సంతోషకరమన్నారు. నాణ్యమైన విద్యతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్ కూడా నేర్పించడమే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు కోనేటి ప్రదీప్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, వాసు, మదన్, బాల సుబ్బారెడ్డి, వద్దిరెడ్డి రామ మునిరెడ్డి, మోహన్ రావు, సుధీర్ నాయుడు, పల్లేటి ప్రభాకర్ రెడ్డి, రాయలసీమ రాష్ట్ర సమితి అధ్యక్షుడు కుంచం వెంకట సుబ్బారెడ్డి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## వివాహానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** శ్రీ ఈశ్వరి దేవి మఠం పూర్వపు మఠాధిపతి శ్రీ బ్రహ్మయ్య స్వామి వారి మనవడు బ్రహ్మతేజాచారి వివాహ మహెూత్సవానికి మైదుకూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురాం రెడ్డి ఆదివారం మండల కేంద్రంలో జరుగుతున్న వివాహానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా పెళ్లి కుమారున్ని,పెళ్లి కుమార్తెను ఆశీర్వదించారు.అలాగే కడప జిల్లా పరిషత్ జడ్పీ చైర్మన్ రామ గోవిందరెడ్డి,వైయస్సార్సీపీ మండల అధ్యక్షుడ‍ులు రత్న కుమార్ యాదవ్ కూడా ఆశీర్వదించడం జరిగింది.అనంతర%శీ% పెండ్లి కుమారుడి తండ్రి వేణుగోపాలస్వామి వీరిని శాలువా కప్పి,పూల మాల లతో సన్మానించారు. మాజీ ఎమ్మెల్యే వెంట మండల వైఎస్సార్ సీపీ నాయకులు భాస్కర్ రెడ్డి పసుపులేటి బ్రదర్స్ వెంకటసుబ్బయ్య,వెంకటేష్ అలాగే వెంకట సుబ్బారెడ్డి, లెక్కల రమణారెడ్డి,ధర్మిశెట్టి వీర, భూమిరెడ్డి బాలకృష్ణారెడ్డి,లెక్కల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పలువిందుల్లో పాల్గొన్న ఎంపీ అవినాష్ రెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్ సింహాద్రిపురం మండలంలోని అంకాలమ్మ గూడూరులో వైసీపీ నాయకులు నరసారెడ్డి, కొమ్మ శివసుమన్ రెడ్డి, శివసాలిన్ రెడ్డి, ఆదివారం ఏర్పాటుచేసిన విందులో కడప ఎంపీ అవినాష్ రెడ్డి పాల్గొన్నారు. అంతకు ముందుగాఎంపీ అవినాష్ రెడ్డిని వైకాపా నాయకులు గ్రామంలోకి డప్పు వాయిద్యాల నడుమ బాణాసంచ పేలుస్తూ ఘన స్వాగతం పలికారు. అనంతరం అక్కడనుండి సింహాద్రి పురం కసునూరు గ్రామ వైసిపి నాయకుడు వెంకటరామిరెడ్డి, రామాంజల్ రెడ్డి, ఏర్పాటు చేసిన విందులో కూడా ఎంపీ పాల్గొన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, అశోక్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, కొమ్మ శివనారాయణ రెడ్డి, విశ్వనాథరెడ్డి, మహేశ్వర్ రెడ్డి ,సిబి కిషోర్ రెడ్డి ,రామ్మోహన్ రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, వెలుగోడు చంద్రశేఖర్ రెడ్డి, రిషికేశవరెడ్డి, ఎంపీటీసీ జాఫర్, సర్పంచ్ రామ్మోహన్, రమణారెడ్డి, రఘునాథరెడ్డి, ముక్కంటి శివశంకర్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, ప్రహ్లాద రెడ్డి, ప్రసాద్ రెడ్డి, నిలవర్ధన్ రెడ్డి, మధు సూదన్ రెడ్డి, గంగరాజు, అజిత్, వికాస్, కార్తీక్ , తదితర మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వంద శాతం ఉత్తీర్ణత సాధించిన చిలంకూరు ప్రభుత్వ ఇంటర్ కళాశాల విద్యార్థులు





ఎర్రగుంట్ల మేజర్ న్యూస్: ఎర్రగుంట్ల మండల పరిధిలోని చిలంకూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న ఇంటర్ కళాశాలలో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారని ఆ పాఠశాల అధ్యాపకురాలు సావిత్రి తెలియజేశారు. శనివారం వెలువడిన ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాలలో చిలంకూరు జిల్లా పరిషత్ బాలి కల కళాశాల (హై స్కూల్ ప్లస్) విద్యార్థులు ఎంపీసీ విభాగంలో 11 మంది బెటర్ మెంట్ పరీక్షలను రాయగా 11 మంది మంచి ఉత్తీర్ణత సాధించారు. వంద శాతం ఉత్తీర్ణతతో అద్భుత విజయాన్ని సాధించారని కళాశాల అధ్యాపకులు వెల్లడించారు. సీఈసీ విభాగం లో 66% పాస్ కావడం జరిగింది. హర్షిత అనే విద్యార్థి 453/470 మార్కులను సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది అన్నారు. తెలుగులో 99/100, ఇంగ్లీష్‌లో 91/100, గణితం లో 75/75, గణితంలో 75/75, ఫిజిక్స్ 60/60, కెమిస్ట్రీ 58/60 మార్కులను సాధించడం విశేషమన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు సావిత్రి, చంద్రశేఖర్, సూర్య నారాయణ రెడ్డి, రామాంజనేయులు విమల, చాంద్, డేవిడ్ ప్రత్యేక కృషికి అధ్యాపక, పాఠశాల ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు

# రాష్ట్ర జర్నలిస్ట్ టోర్నీ విజేత కడప టీంను అభినందించిన భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్ గుంటూరులో జరిగిన రాష్ట్ర స్థాయి జర్నలిస్టు టోర్న మెంట్‌లో కడప జిల్లా జట్టు విజయం సాధించడం పట్ల శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అభినందిం చారు. జట్టు సభ్యులకు పులివెందులలో ఆయన స్వగ్రూహంలో అభినందించారు. అనంతరం ఆర్అండ్‌బి అథిది గ్రూహంలో భోజన ఏర్పాటు చేశారు. త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి జర్నలిస్టు క్రీడా పోటీలకు తాను పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

# యువత రతన్ టాటాను ఆదర్శంగా తీసుకోవాలి

## ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

## మున్సిపల్ కమిషనర్ వాకమళ్ళ నరసింహారెడ్డి ... రిటైర్డ్ డిఎస్పి కె. సి. వెంకటసుబ్బయ్య





బద్వేలు మెజర్ న్యూస్:యువత రతన్ టాటా ను ఆదర్శంగా తీసుకొని సమాజ సేవ చేయాలి అని మున్సిపల్ కమిషనర్ వాకమళ్ళ నరసింహారెడ్డి, .రిటైర్డ్ డిఎస్పి కె. సి. వెంకటసుబ్బయ్య సంయుక్తంగా తెలిపారు ఆదివారం అరవిన్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు పంపిణీ చేసేందుకు కార్యక్రమం ఏర్పాటు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగామున్సిపల్ కమిషనర్ వాకమళ్ళ నరసింహారెడ్డి, రిటైర్డ్ డిఎస్పి కె. సి. వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూగొప్ప వాళ్ళందరూ ప్రభుత్వ పాఠశాలలోనే విద్యను అభ్యసించి సమాజానికి ఆదర్శవంతంగా నిలిచారని, నేటి యువత కూడా వారిని స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని వారు పేర్కొన్నారు.పట్టణంలోని ఎన్జీవో హెూం నందు ఆదివారం "అరవిన్ ఫౌండేషన్ "వారి కార్యవర్గ సభ్యులు బద్వేల్ గురుమూర్తి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యున్నత మార్కులు సాధించిన 20 మంది విద్యార్థినీ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులుగా నగదు, జ్ఞాపిక, ప్రశంసా పత్రము అందజేశారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన బద్వేల్ మున్సిపల్ కమిషనర్ వి.వి నరసింహారెడ్డి మాట్లాడుతూ "రతన్ టాటా" ను ఆదర్శంగా తీసుకొని "అరవింద్ ఫౌండేషన్"ఏర్పాటు చేసి సామాజిక సేవా మరియు చైతన్య కార్యక్రమాలు చేస్తున్న "అరవిన్ ఫౌండేషన్" వ్యవస్థాపకులు అమెరికాలో వుంటున్న రవీంద్రప్రసాద్ కలకడ, కుటుంబ సభ్యులు అభినందనీయులని, విద్యార్థినీ విద్యార్థులు "రతన్ టాటా"ను ఆదర్శంగా తీసుకొని క్రమశిక్షణతో నైతిక విలువలతో ఇష్టముతో కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. రిటైర్డ్ డిఎస్పి కె.సి వెంకటయ్య మాట్లాడుతూ గొప్పవాల్లందరూ ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివారని తెలిపారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతుల ద్వారా ప్రోత్సహిం చడము ఎంతో ఆదర్శనీయమని, ప్రతి ఒక్కరూ మహనీయులను ఆదర్శంగా తీసుకొని సమాజ సేవ చేయాలని కోరారు. "రతన్ టాటా" భారత దేశంలో గొప్ప వ్యాపారవేత్తని, తాను సమాజం నుండి ఎంతో పొందా నని, తిరిగి సమాజానికే ఇవ్వాలనుకున్నానని, భారతదేశానికి అవసరమైతే నా లక్ష కోట్ల ఆస్తిని ఇస్తానని "కరోనా"లో భారత ప్రభుత్వానికి వేల కోట్ల రూపాయలు ఇచ్చిన ఆదర్శమూర్తి అని కొనియాడారు. కార్యక్రమంలో బద్వేలు పట్టణ అభివృద్ధి సొసైటీ అధ్యక్షులు నానబాల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు ఘనుమంతు రాజేష్ కుమార్, బి.సి ఉద్యోగుల సంఘం నాయకులు కె.సుబ్బరాయుడు, టిడిపి బి.సి సెల్ జిల్లా కార్యదర్శి జి.నవీన్ కుమార్, ఆవాజ్ కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్ అన్వర్ భాష, రిటైర్డ్ జూనియర్ లెక్చరర్ ఎం. శ్రీని వాసులు, ఎం.వి రమణయ్య యాదవ్, యానిక రామయ్య, బి. బాల గురన్న, సి.రంగరాజు,విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శ్రీనివాస పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

## టిడిపి యువనేత వేమాకుమార్



వేంపల్లె మేజర్ న్యూస్: స్థానిక శ్రీనివాస పాఠశాలపై విచారణ జరిపి తక్ష ణమే చర్యలు తీసు కోవాలని వేంపల్లె తెలుగు దేశం పార్టీ యువనేత నామా వేమకుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆ మేరకు ఎం ఇఓ-2 స్టాలిన్ ఐజాక్‌కు ఫోన్ ద్వారా ఫిర్యా దు చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ వేంపల్లె పట్టణంలోనీ సాయి నగర్‌లో ఉన్న శ్రీనివాస పాఠశాల ప్రభుత్వ నిభందనలు అనేకం అతిక్రమించి నడుపు తున్నట్లు తెలిపారు.. గత విద్యా సంవత్సరం పాఠశాల నందు అర్హత లేని ఉపాధ్యాయు లతో బోధనలు చేశా రన్నారు. పదోతరగతి పరీక్షల ఫలితాల్లో మండల ఫస్ట్ అంటూ తప్పు డు ప్రచారం చేసుకుంటున్నట్లు తెలి పారు. నిభందనలు పాటించకుండా తరగతి గదుల విస్తీర్ణం, పాఠ్య పుస్తకాలు పాఠశాల లోనే అమ్మకాలకు సిద్ధంగా ఉన్నట్లు ఆరోపించారు.

# విత్తన శుద్ధి, పంట మార్పిడిలతో అధిక ఫలసాయం

## శాస్త్రవేత్త డాక్టర్ బాలకృష్ణ



కమలాపురం మేజర్ న్యూస్ విత్తన శుద్ధి పంట మార్పిడిలతో రైతులు అధిక లాభాలు పొందవచ్చునని మంచి దిగుబడి సాధించవచ్చునని సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ బి బాలకృష్ణ తెలిపారు ఆదివారం వికసిత కృషి సంకల్ప అభియున్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని దేవరాజు పల్లె, సముద్రం పల్లె, జీవంపేట, చిన్నపుత్త, దాది రెడ్డి పల్లి, అప్పారావు పల్లి, గోలపల్లి, జంబాపురం గ్రామాల్లో పండించి వివధ పంటలైన, వేరుశనగు మకార పంట సాగు విధానాలపై రైతులకు అవగాహన కార్యక్రమం ఏ డి ఏ,నరసింహారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు పంటలు పండించే సమయంలో విత్తన శుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలని అదేవిధంగా పంటకు పంట మధ్య పంట మార్పిడి ద్వారా పంటలను పండించుకోవాలని దానిద్వారా భూమిలోని పోషకాలు పెరిగి మంచి దిగుబడితోపాటు లాభాలు కూడా వస్తాయన్నారు ప్రతి రైతు తమ పొలంలోని భూసార పరీక్షలు తప్పని సరిగా చేయించుకోవాలన్నారు దాని బట్టి పొలంలో పోషకాలు ఎలా ఉన్నాయి ఏ ఏ మందులు ఎంత మోతాదులో వాడాలో తెలుసుకోవచ్చన్నారు.చిరుధాన్యాలపై రైతులు అవగాహన కలిగి ఉండాలన్నారు చిరుధాన్యాలలో మంచి పోషకాలు ఉంటాయని ప్రతి ఒక్కరూ వాటిని ఉపయోగిస్తారని చిరుధాన్యాల పంటలు పండిస్తే తక్కువ సమయం పెట్టుబడి తక్కువ ఖర్చు తక్కువగా ఉంటుందని ముఖ్యంగా కొర మెక్క జొన్న పంటల పోషక యాజమాన్యం, సర్వరక్షణ చర్యల గురించి రైతులకు వివరించారు, వేరుశనగ, మినుము, కొర వరి వంగడాల యాజమాన్య పద్ధతులు, ముఖ్యంగా జిప్సం జింకు ఆవశ్యకత రకాల గురించి రైతులకు అవగాహన కల్పించామన్నారు అలాగే ఉద్యానవన పంటలపై రైతుల అవగాహన కలిగి ఉండాలన్నారు ఉద్యానవన పంటల వలన అధిక లాభాలు పొందవచ్చునని ఉద్యానవన పంటలు సాగుచే సమయంలో అవసరమైన మెలికలు తెలుసుకోవాలని ఉద్యానవనం పంటలతో పాటు అంతర్ పంటలు కూడా సాగుచేసుకొని అధిక లాభాలు పొందవచ్చునున్నారు ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాల సబ్సిడీలు పచ్చి రొట్టె విత్తనాల ఆవశ్యకత పంపిణీ గురించి తెలుసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ సుబ్బరాయుడు,డాక్టర్ శ్యాం ప్రసాద్,ఉమాకాంత్ మండల వ్యవసాయ అధికారి సరస్వతి వివిధ గ్రామాల యూఏఏలు, యుహెచ్ లతో పాటు అభ్యుదయ రైతులతో పాటు రైతు పాల్గొన్నారు.

# 29వ తేదీన శ్రీ శ్రీ శ్రీ ఏరువాక గంగమ్మ తల్లి 28వ వార్షికోత్సవం



ఎర్రగుంట్ల మేజర్ న్యూస్: ఎర్రగుంట్ల పట్టణ పరిధిలో శాంతినగర్ కాలనీలో వెలసిన శ్రీశ్రీశ్రీ ఏరువాక గంగమ్మ తల్లి 28వ వార్షికోత్సవం కార్యక్రమం అంగరంగ వైభవంగా జరుగుతుందని ఆలయ కమిటీ నిర్వహకులు పేర్కొన్నారు. ఈ నెల 29వ తేదీన ఆషాడ శుద్ధ చవితి సందర్భంగా ఆ రోజు ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు వివిధ రకాలైన గణపతి పూజ, కలశస్థాపన, పంచామృత అభిషేకాలు, కుంకు మార్చన జరుగునని వారు తెలియ జేశారు. మధ్యాహ్నం అన్నదాన ప్రసాదం కూడా జరుగు తుందన్నారు. అదే రోజు సాయంత్రం 3గంటల నుంచి దేవాలయ నుంచి అమ్మవారి ఊరేగింపు నాల్గు రోడ్ల కూడలి వరకు కోలాటం చెక్కభజన తదితర సాంస్కృత కార్యక్రమాలతో జరుగుతుందన్నారు. అమ్మ వారి పుట్టిన రోజు సందర్భంగా నిర్వహించే ఈ మహోత్తరమైన కార్యక్రమానికి దాతలు ధన, ధాన్య రూపంలో విరాళాలు ఇవ్వచ్చు అన్నారు. అదే రోజు అమ్మవారు ధరించిన చీరల వేలం పాట కూడా ఉంటుందన్నారు. కావున భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి వార్షికోత్స వం విజయ వంతం చేసి, అమ్మవారు ఆశీస్సులు పొందవలెనని ఆలయ కమిటీ పేర్కొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



పెండ్లిమర్రి, మేజర్ న్యూస్ పెండ్లిమర్రి మండలం వెల్లటూరు గ్రామంలో ఆది వారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం జరిగింది. 1985 బ్యాచ్ కి చెందిన 10వ తరగతి విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలనాటి బాల్యస్మృతులను ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ సంతోషంగా గడిపారు. ఈ సందర్భంగా పోతు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండేందుకు నడక, యోగా వంటివి తప్పకుండా చేయాలని కోరారు. అనంతరం ఉపాధ్యాయుడైన పీర్ల గంగన్న మాట్లాడుతూ సమాజంలో నైతిక విలువలు క్షీణిస్తు న్నాయని ఆ విలువలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. కార్య క్రమంలో నాగూరి బాలిరెడ్డి, గంగిరెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, శంకర్ రెడ్డి, శివారెడ్డి, నాగరాజు, బాబాసాహెబ్, రామాంజ నేయ రెడ్డి, నారాయణరెడ్డి, ఓబులమ్మ, ధనలక్ష్మి, నూర్ భాషా, తదితరులు పాల్గొన్నారు.

# స్థలాన్ని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

## స్థలం దగ్గరికి వస్తే చంపుతామని బెదిరింపు

## పోతుగంటి జమాల్ సాహెబ్ ఆవేదన



పోరుమామిళ్ల మండలం రంగ సముద్రం గ్రామపొలం సర్వేనెంబర్ 1100/1 లో ఎ15.80 పైకి విస్తీర్ణం 40 సెంట్లు కొనుగోలు చేశానని పోతుగంటి జమాల్ సాబ్ టిడిపి సీనియర్ కార్యకర్త తెలిపారు. అనేక సంవత్సరాల నుండి పోరాటం చేస్తున్న నాకు న్యాయం చేయటం లేదని, రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగిన న్యాయం జరగక పోవడంతో కోర్టు ద్వారా న్యాయం చేయమని వేడుకుంటే తీర్పు తనకు అనుకూలంగా ఇచ్చిన గాని నన్ను అడ్డుకుంటు, మానసికంగా వేధిస్తూ నా స్థలం దగ్గరికి రానివ్వకుండా చంపుతామని బెదిరిస్తూ, నాపై దౌర్జన్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కోట్లు విలువ చేసే స్థలం కొంతమంది కబ్జాదారులు ఆక్రమణ చేసుకుని ఇల్లు కట్టుకుంటున్నారని, నా స్థలమునకు అడ్డుపడుతూ నన్ను మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్న వీఆర్వో వేణు శ్రీనివాసులు, శంకర్ రెడ్డి దొంగ రిజిస్టర్ చేయించుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. నన్ను మానసిక క్షోభకు గురి చేస్తున్నారని కన్నీటి పర్యంతో హ్యూమన్ రైట్స్ దృష్టికి తీసుకు రావడం జరిగింది. తహసిల్దార్ ఈ విషయం పై పూర్తి విచారణ జరపాలని, అంతవరకు కట్టడాలు నిలుపుదల చేయాలని ఆయన పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు.

# నల్లేరుతో అనేక రకాల ఆరోగ్య సమస్యలకు పరిష్కారం



దువ్వూరు, మేజర్ న్యూస్ : నల్లేరు, తెలుగు ప్రాంతంలో సాధారణంగా కనిపించే ఓ ఔషధ మొక్క. దీనిని హిందీ ఆయుర్వేదంలో "ముళ్లకొంద" లేదా "నాగర్మోత" అని కూడా పిలుస్తారు. నల్లేరు యొక్క మూలాలను ఆయుర్వేదం, సిద్ధ వైద్యం, ఉనాని వంటి వైద్య విధానాలలో శతాబ్దాల నుంచి ఉ పయోగిస్తున్నారు. దీనిలోని ఔషధ గుణాలు అనేక ఆరోగ్య సమస్యలకు పరిష్కారంగా పనిచేస్తాయి. నల్లేరు మొక్క దాని రుచి, ద్రవ్యగుణాలు, ఔషధ ప్రయోజనాలు కారణంగా ఆరోగ్య పరిరక్షణలో ప్రముఖ స్థానంలో ఉంది. నల్లేరు జీర్ణ వ్యవస్థకు చాలా ప్రయోజనం చేస్తుంది. అజీర్ణం, వాంతులు, గ్యాస్, గణపటిప్స్ వంటి సమస్యలకు ఈ మొక్క ద్వారా మెరుగైన చికిత్స పొందవచ్చు. నల్లేరు తిన్న తర్వాత శరీరంలో డీటాక్స్ ప్రక్రియను మెరుగుపరుస్తుంది. పూర్వకాలంలో జీర్ణవ్యాధులు తక్కువ చేయడానికి దీని రసాన్ని తీసుకునేవారు. ఆయుర్వేదంలో, నల్లేరు వాత, పిత్త, కఫ దోషాలను నియంత్రణలో ఉంచే శక్తి కలిగి ఉందని చెబుతారు. ఇది శరీరంలోని వాతాన్ని తగ్గించి, కఫాన్ని సరిచేస్తుంది. పిత్తానికి సంబంధించిన సమస్యలు ఉన్నప్పుడు కూడా ఈ ఔషధం ఉపయోగపడుతుంది. దీని పౌడర్ లేదా రసాన్ని నీటిలో కలిపి తీసుకుంటే, ఈ మూడు దోషాలను సమతుల్యం చేయడంలో ఉపకారం చేస్తుంది. నల్లేరు జ్వరాలు తగ్గించడంలో సహాయపడే ఒక సహజయాంటీ పైరేటిక్ గా పనిచేస్తుంది. దానిలోని చల్లని లక్షణాలు శరీర వేడిని తగ్గిస్తాయి. చిన్నపాటి జ్వరాలు, లేదా వాతావరణ మార్పుల వల్ల వచ్చిన జ్వరాలకు దీని డెకాక్షన్ (కషాయం) చేయడం ద్వారా తగ్గుముఖం పడుతుంది. నల్లేరు రసం లేదా కషాయాన్ని తాగడం వల్ల తక్కువ టైఫాయిడ్ వంటి లక్షణాలపై కూడా మెరుగైన ప్రభావం ఉంటుందని చెబుతారు. నల్లేరు శరీరంలోని ద్రవాల సమతుల్యతను పెంచడంలో సహాయపడుతుంది. వేసవి కాలంలో లేదా అధిక వ్యాయామం తర్వాత ద్రవాలను కోల్పోతున్నప్పుడు దీని కషాయం తాగడం ద్వారా శరీరంలో నీటి శాతం పెరుగుతుంది. దాంతోపాటు శరీరంలోని విషపదార్థాలను బయటికి పంపేందుకు సహాయపడుతుంది. నల్లేరు తాగడం ద్వారా మానసిక శాంతి పొందవచ్చు. దీని తీయని సువాసన మనసును ప్రశాంతంగా ఉంచుతుంది. కొన్ని చిట్కాల్లో నల్లేరు చూర్ణాన్ని తలపై రాస్తే తలనొప్పి, ఒత్తిడి తగ్గుతుందని చెబుతారు. నల్లేరు చూర్ణం లేదా నూనెను మసాజ్ నూనెగా ఉపయోగించడం వల్ల నిద్రలో మెరుగుదల కనిపిస్తుంది. నల్లేరు మహిళల ఆరోగ్య సమస్యలకు కూడా ఒక శక్తివంతమైన ఔషధంగా నిలుస్తుంది. అది నెలసరి సమస్యలు, నొప్పులు, అసమతుల్యాలు వంటి సమస్యలను తగ్గించడంలో ఉపయోగపడుతుంది. ప్రసవానికి ముందు, తర్వాత ఆరోగ్య సంరక్షణకు కూడా ఇది సహాయపడుతుందని ఆయుర్వేదంలో ప్రస్తావన ఉంది. నల్లేరు రక్తపోటును తగ్గించే గుణాలు కలిగి ఉంది. అధిక రక్తపోటు (హైపర్ టెన్షన్) ఉన్న వారికి దీని కషాయాన్ని తాగడం ద్వారా రక్తపోటు స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. ఈ మొక్కలో సహజ సార్లు శరీరంలోని రక్త ప్రసరణను మెరుగు పరుస్తాయి. నల్లేరు చర్మ సమస్యల చికిత్సలో కూడా ఉపయోగపడుతుంది. ముఖంపై మొటిమలు, దద్దుర్లు, చర్మం ఎండిపోయినప్పుడు దీని రసం ఉపయోగించడం వల్ల మెరుగైన ఫలితాలు కనిపిస్తాయి. ఇది చర్మంపై టానిక్ లా పనిచేస్తుంది. నల్లేరు పేస్టును ముఖానికి అప్లై చేయడం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. యాంటీ ఆక్సిడెంట్లలో సమృద్ధిగా ఉంటుంది. ఇవి శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ కారణంగా కలిగే హానికర ప్రభావాల నుండి రక్షిస్తాయి. ఇవి అక్సిడేటివ్ స్ట్రెస్ తగ్గించడంలో కూడా సహాయపడతాయి, తద్వారా వృద్ధాప్య సమస్యలను తగ్గించవచ్చు. నల్లేరు వెన్నునొప్పి, కీళ్లనొప్పి వంటి సమస్యల నివారణలో సహాయపడుతుంది. దీని ఔషధ లక్షణాలు మలుపులు, ఎముకల నొప్పులను తగ్గించడంలో సానుకూల ప్రభావాన్ని చూపుతాయి. నల్లేరు అనేది మన శరీరానికి ఆరోగ్యకరమైన మరియు సమగ్రం గా ఉపయోగపడే ఓ ఔషధ మొక్క. దీని సహజ ఔషధ గుణాలు అనేక రకాల ఆరోగ్య సమస్యలకు పరిష్కారాన్ని అందిస్తాయి.

# స్వాతి నక్షత్రం సందర్భంగా విశేష పూజలు



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: శ్రీమహావిష్ణువుల వారి అవతారాలలో ఒకటైన నరసింహ స్వామి వారి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా ఆదివారం పట్టణంలోని వైఎంఆర్ కాలనీలో వున్న సత్యనారాయణ స్వామి దేవస్థాన సముదాయంలోని ఉపాలయంలో వున్న సుదర్శన నరసింహ స్వామి వారికి ప్రత్యేక గోక్షీర, పంచామృత అభిషేకాలు, పుష్పాలంకరణ, విశేష పూజలు, మహా నివేదన, మహా మంగళహారతి వంటి కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# యోగ ద్వారానే శారీరక, మానసిక ఆధ్యాత్మిక శ్రేయస్సు

## మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి... యోగా గురువు ఉన్నంత గోపాల్




బద్వేల్ మేజర్ న్యూస్..యోగ ద్వారానే శారీరక, మానసిక ఆధ్యాత్మిక శ్రేయస్సును పెంపొందించు కోవచ్చునని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి. యోగా గురువు నంద గోపాల్. తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు యోగాంధ్ర 2025 ప్రచారంలో భాగంగా మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి అధ్యక్షతన ఆదివారం మైదుకూరు రోడ్డు ఎస్ బివిఆర్ కాలేజ్ సమీపంలో యోగ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమీషనర్ నరసింహా రెడ్డి గారు మాట్లాడుతూ యోగా అనేది ఒక వ్యక్తి తన శరీరానికి, మనసుకు మరియు ఆత్మకు సంబంధించిన సమతుల్యతను సాధించడం జరుగుతుందన్నారు. మానసిక , శారీరక ఆనందం పొందడంతో పాటు శారీరక, మానసిక ఆధ్యాత్మిక శ్రేయస్సును పెంపొందించడానికి సహాయపడుతుందన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో మనిషి జీవన విధానంలో యోగ చేయడం వల్ల ఒత్తిడిని తగ్గించడానికి అదేవిధంగా మానసిక స్పష్టతను పెంచడానికి తోడ్పడు అవుతుందన్నారు. అనంతరం యోగ ట్రైనర్ నంద గోపాల్ సూచనల ప్రకారం యోగఆసనాలను మునిసిపల్ ఆఫీసు సిబ్బంది సచివాలయం సిబ్బంది మరియు మెప్మా సిబ్బంది, విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు.

# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం

**మే 26 - జూన్ 1**

- బంగ్లాదేశ్ ఎన్నికలు ఈ ఏడాది డిసెంబర్ నుంచి వచ్చే ఏడాది (2026) జూన్ మధ్య ఎప్పుడైనా జరగొచ్చని ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్ చెప్పారు.
- ఎలాన్ మస్క్ డోజ్ నుంచి తప్పుకున్నారు
- ముస్లింల పవిత్ర స్థలం మక్కాలో ప్రతి ఏటా జరిగే హజ్ యాత్ర జూన్ 4న ప్రారంభమవుతుందని సౌదీ అరేబియా ప్రకటించింది.
- ఉక్రెయిన్‌పై కాల్పుల విరమణ చర్చలకు రష్యా నిరాకరిస్తుండటం పట్ల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.
- ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడిలో గాజా హమాస్ చీఫ్ మహ్మద్ సిన్వార్ మరణించారు.
- ప్రపంచ బిలియనీర్ ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్ ఎక్స్ తయారు చేసిన స్టార్ షిప్ రాకెట్ మరోసారి పేలిపోయింది
- యెమెన్ లోని హౌతీ రెబల్స్ ఆధీనంలో ఉన్న సనా ఎయిర్‌పోర్ట్‌పై ఇజ్రాయెల్ (దళాలు మరోసారి దాడి చేశాయి.
- గోల్డెన్ డోమ్ రక్షణ కవచం వల్ల.. అంతరిక్ష అణ్వాయుధ యుద్ధాలు వచ్చే అవకాశాలు ఉన్నట్లు ఉత్తర కొరియా పేర్కొన్నది.
- భారత్‌తో శాంతి చర్చలకు తాము సిద్ధంగా ఉన్నట్లు పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రకటించారు.
- జనవరి నుంచి ఇప్పటివరకూ అమెరికా 1080 మంది భారతీయులను స్వదేశానికి పంపించిందని భారత విదేశాంగ శాఖ పేర్కొంది.
- పహల్గాం ఉగ్రవాది వెనుక కీలక సూత్రధారి సైపుల్లా కసూరీ పాకిస్థాన్‌లో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నాడు.

## రాష్ట్రీయం

**మే 26 - జూన్ 1**

- ఆంధ్రప్రదేశ్ ఇంచార్జి డీజీపీగా కొనసాగుతున్న హరీశ్‌కుమార్ గుప్తాను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయి డీజీపీగా నియమించింది.
- నెల్లూరు-బద్వేలు కారిడార్ నిర్మాణానికి ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. కేబినెట్ ఆమోదం పొందిన 4 లేన్ల బద్వేల్-నెల్లూరు కారిడార్ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రయాణానికి ప్రయోజనం చేకూరుస్తుందని, రాష్ట్ర యువతకు పలు అవకాశాలను సృష్టిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ ట్వీట్ చేశారు.
- జూన్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా రేషన్ షాపుల ద్వారా సరుకుల పంపిణీ ప్రారంభం కానుంది. దివ్యాంగులు, 65 ఏళ్లు దాటిన వృద్ధులకు ఇంటికే
- ప్రముఖ కళాకారుడు గద్దర్ పేరుతో తెలుగు సినిమా అవార్డులు ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ప్రముఖ నటి జయసుధ నేతృత్వంలో జూరి అవార్డుల వివరాలను ప్రకటించింది.

ఉత్తమ చిత్రం - కల్కి
ఉత్తమ రెండో చిత్రం - పొట్టేల్
ఉత్తమ మూడో చిత్రం - లక్కీభాస్కర్
ఉత్తమ నటుడు - అల్లు అర్జున్ (పుష్ప-2)
ఉత్తమ నటి - నివేదా థామస్ (35 చిన్న కథకాదు)
ఉత్తమ డైరెక్టర్ - నాగ్ అశ్విన్ (కల్కి)
2024 ఉత్తమ బాలల చిత్రం - 35 చిన్న కథకాదు
బెస్ట్ ఎన్విరాన్‌మెంట్ - హెరిటేజ్-హిస్టరీ విభాగం - రజాకార్, నేషనల్ ఇంటెగ్రిటీ - సోషల్ అప్‌లిఫ్ట్ విభాగం - కమిటీ కుర్రాళ్లు

## జాతీయం

**మే 26 - జూన్ 1**

- 'ఆపరేషన్ సిందూర్' ఇంకా ముగియలేదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. భారత్‌లో ఉగ్రవాదం వ్యాప్తికి సహకరించే వారికి 'ఆపరేషన్ సిందూర్' తగిన సమాధానం అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
- ఛత్తీస్‌గఢ్ బీజాపూర్ జిల్లాలోని జనగూడకు చెందిన కుంజాం హిడ్మాను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. కుంజాం హిడ్మా ప్రస్తుతం ఏరియా కమిటీ మెంబర్‌గా కొనసాగుతున్నారు
- అమర్‌నాథ్ యాత్ర జూలై 3వ తేదీ నుంచి ఆగస్టు 9వ తేదీ వరకు జరగనున్న నేపథ్యంలో జమ్మూ కశ్మీర్‌లో భారీ భద్రతను ఏర్పాటు చేస్తున్నారు. సుమారు 42 వేల మంది భద్రతా సిబ్బంది అమర్‌నాథ్ రూట్లో విధులను నిర్వర్తించనున్నారు.
- కర్నాటక సర్కారు రాష్ట్రంలో జరిగే మత ఘర్షణలను ఎదుర్కొనేందుకు కొత్త దళాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది.
- మావోయిస్టుల తిరుగుబాటుకు పర్యాయపదంగా మారిన ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ జిల్లాను వామపక్ష తీవ్రవాద ప్రభావిత జిల్లాల జాబితా నుంచి కేంద్ర హోం మంత్రిత్వ శాఖ తొలగించింది.




- మారుమూల ప్రాంతాల్లో అభద్రతా భావంతో నివసిస్తున్న స్థానికులకు ఆయుధ లైసెన్స్‌లు ఇవ్వాలని నిర్ణయించినట్టు అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ తెలిపారు.
- దేశంలోనే తొలి ప్రైవేట్ హెలికాప్టర్ల తయారీ కేంద్రం కర్ణాటక రాష్ట్రంలో ఏర్పాటు కానుంది.
- ఐదో తరం స్టెల్త్ యుద్ధ విమానం అడ్వాన్స్డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్(అమ్కా) ఎగ్జిక్యూషన్ మోడల్ తయారీకి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రకటించారు.
- శెర్-ఇ-కశ్మీర్ వ్యవసాయ శాస్త్ర, సాంకేతిక విశ్వవిద్యాలయం (ఎస్కేయూఏఎస్టీ) పరిశోధకులు భారతదేశపు మొదటి జన్యు మార్పిడి గొర్రెను
- రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతులమీదుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్నారు.
- దేశ రాజధాని ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో మంగళవారం పద్మ అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది.
- ఉగ్రవాదం పరోక్ష యుద్ధం కాదు అని, ఇది యుద్ధ వ్యూహంగా మారిందని, పాకిస్థాన్ మనపై యుద్ధానికి దిగుతోందని ప్రధాని మోదీ ఆరోపించారు
- ప్రఖ్యాత పర్వతారోహకుడు కామి రిటా ఎవరెస్టు శిఖరాన్ని అతను 31వ సారి ఎక్కాడు.
- అస్సాం ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి గౌరవ్ గొగోయ్ నియమితులయ్యారు
- గుజరాత్‌లోని దాహొద్‌లో లోకోమోటివ్ ఉత్పత్తి ప్లాంట్‌ను ప్రధాని మోదీ ప్రారంభించారు.
- వియత్నాం నుంచి ఒడిశా గవర్నర్ హరిబాబు.. బుద్ధుడి అవశేషాలను ఇండియాకు తీసువచ్చారు.
- సమాచార హక్కు చట్టం కింద ఇ-మెయిల్ దరఖాస్తులకు జూన్ 16 నుంచి ఓటీపీ ధ్రువీకరణ అమలు చేస్తారు.
- కోల్‌కతా జగన్నాథ రథానికి ఈసారి సుఖోయ్ యుద్ధవిమానాల కోసం తయారు చేసిన టైర్లు వాడనున్నారు.
- సీజేఐ జస్టిస్ గవాయ్ భారతదేశం ఎటువంటి సంక్షోభంలోనూ సమైక్యంగా ఉండేందుకు రాజ్యాంగం కీలకమైన రక్షణను కల్పిస్తున్నదన్నారు





# విద్య, ఉద్యోగ సమాచారం




**యూపీఎస్సీ కొత్త పోర్టల్**

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్‌సీ) కొత్త పోర్టల్ https://upsconline.nic.inను ప్రారంభించింది. దరఖాస్తుదారులు తాజాగా తమ దరఖాస్తులను నింపి, సంబంధిత డాక్యుమెంట్లను ఈ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయవలసి ఉంటుంది. గతంలో ఉండే వన్ టైమ్ రిజిస్ట్రేషన్ (ఓటీఆర్) మాడ్యూల్ ఇకపై వర్తించదు.

ఈ కొత్త పోర్టల్ వల్ల యూపీఎస్సీ నిర్వహించే వివిధ పరీక్షలకు దరఖాస్తు చేయడంలో సమయం ఆదా అవుతుంది. అంతేకాకుండా, చిట్టచివరి క్షణంలో రద్దీని నివారించవచ్చు. దరఖాస్తుదారులు తమ గుర్తింపు పత్రంగా ఆధార్ కార్డును ఉపయోగించాలని యూపీఎస్సీ తెలిపింది. ఇది అన్ని పరీక్షలకు ఉమ్మడి రికార్డుగా ఉపయోగపడుతుందని పేర్కొంది. సీడీఎస్ ఎగ్జామ్-2, 2025బీ ఎన్‌డీఏ అండ్ ఎన్‌ఏ-2, 2025 కోసం దరఖాస్తులను ఈ కొత్త పోర్టల్ ద్వారానే పంపించాఖితీ.

**డిగ్రీ కోర్సుల మార్గదర్శకాలు**

డిగ్రీ కోర్సుల స్వరూపం మారింది. సింగిల్ మేజర్ డిగ్రీని టు మేజర్‌గా (డ్యూయల్ మేజర్)గా మారుస్తూ ఉన్నత విద్యామండలి నోటిఫికేషన్ జారీచేసింది. తాజాగా కోర్సులు ఎలా ఉండాలనేదానిపై సవివర మార్గదర్శకాలు విడుదల చేసింది. కొత్త విధానంలో రెండు మేజర్ సబ్జెక్టులు, ఒక మైనర్ సబ్జెక్టును విద్యార్థులు చదవాల్సి ఉంటుంది. ప్రస్తుత విధానంలో ఉన్నట్టుగానే విద్యార్థులు మూడేళ్ల డిగ్రీ లేదా నాలుగేళ్ల ఆనర్స్ డిగ్రీ చదవొచ్చు. ఫస్టియర్, సెకెండియర్ తర్వాత కూడా మధ్యలోనే ఆపేసే వెసులుబాటు ఉంటుంది. టు మేజర్ డిగ్రీలో మూడేళ్లకు.. మొదటి మేజర్ సబ్జెక్టుకు 48 క్రెడిట్లు, రెండో మేజర్ సబ్జెక్టుకు 32 క్రెడిట్లు, మైనర్ సబ్జెక్టుకు 16 క్రెడిట్లు ఇస్తారు. భాషా సబ్జెక్టులకు 18, నైపుణ్య మెరుగుదల కోర్సులకు 12, మల్టీ డిసిప్లీనరీ కోర్సులకు 6, వాల్యూ



యాడెడ్ కోర్సులకు 2, కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్టుకు 4, స్వల్పకాలిక ఇంటర్న్‌షిపకు 4, దీర్ఘకాలిక ఇంటర్న్‌షిపకు 8 క్రెడిట్లు ఇస్తారు. మూడేళ్ల డిగ్రీ మొత్తం 150 క్రెడిట్లతో పూర్తవుతుంది. అదే విద్యార్థి నాలుగో ఏడాది ఆనర్స్ డిగ్రీ కూడా పూర్తిచేస్తే మరో 44 క్రెడిట్లు కలిసి మొత్తం 194 అవుతాయు. విద్యార్థి రెండు మేజర్ సబ్జెక్టులను మొదటి సెమిస్టర్‌లోనే ఎంపిక చేసుకోవాలి. మూడో సెమిస్టర్ సమయంలో మైనర్ సబ్జెక్టును ఎంపిక చేసుకోవాలి. ఏఐ, డేటా మైనింగ్, మెషీన్ లెర్నింగ్ కోర్సుల విద్యార్థులు తప్పనిసరిగా క్వాంటమ్ టెక్నాలజీపై మైనర్ చదవాలి. డిగ్రీలో చేరిన మొదటి సంవత్సరం తర్వాత ఆపేస్తే లెవెల్ 4.5తో సర్టిఫికెట్ జారీచేస్తారు. రెండో సంవత్సరం తర్వాత ఆపేస్తే వారికి లెవెల్ 5తో డిప్లొమా సర్టిఫికెట్ ఇస్తారు. మూడేళ్లు చదివితే లెవెల్ 5.5తో డిగ్రీ వస్తుంది. నాలుగేళ్లు చదివితే ఆనర్స్ డిగ్రీ ఇస్తారు. నాలుగో సంవత్సరం రిసెర్చ్ మెథడాలజీలో చదివితే ఆనర్స్‌తో పాటు రిసెర్చ్ డిగ్రీ వస్తుంది.

**జోసా కౌన్సెలింగ్ షెడ్యూల్**

దేశవ్యాప్తంగా ఉన్న ఐఐటీలు, ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీల్లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి వివిధ ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు సీట్ల భర్తీకి ఈసారి ఆరు విడతల జోసా కౌన్సెలింగ్ జరగనుంది. ఐఐటీ కాన్పూర్ తాజాగా జాయింట్ సీట్ అలకేషన్ అథారిటీ (జోసా)-2025 వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తీసుకువచ్చింది. గత ఏడాది వరకు ఐదు రౌండ్ల కౌన్సెలింగ్ మాత్రమే నిర్వహించేవారు. ఈసారి పోటీ రీత్య ఆరు రౌండ్ల కౌన్సెలింగ్ నిర్వహించనుంది. జూన్ 2వ తేదీన జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలు వచ్చాయి. జూన్ 3వ తేదీ నుంచి జోసా ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు ప్రారంభమవుతాయి.

జూన్ 3 నుంచి 11వ తేదీ వరకు ఆప్షన్లు ఇచ్చుకోవడానికి అవకాశం ఉంటుంది. ఆ సందర్భంగా రెండు సార్లు మాక్ సీట్ ఎలాట్‌మెంట్ నిర్వహించనున్నారు. మాక్ సీట్ అలాట్‌మెంట్ ఆధారంగా తమ ర్యాంకు ప్రకారం ఎక్కడ సీటు వస్తుందో విద్యార్థులకు అవగాహన ఉంటుంది. మొదటి మాక్ సీట్ కేటాయింపు జాబితా జూన్ 9న, రెండవ జాబితా జూన్ 11న ఉంటుంది. అభ్యర్థుల నమోదు, ఆప్షన్ల ప్రక్రియ జూన్ 12తో ముగియనుంది. జోసా 2025 కౌన్సెలింగ్‌లో ఈ ఏడాది మొత్తం 127 విద్యా సంస్థలు పాల్గొననున్నాయి.

జోసా 2025 సీట్ల కేటాయింపు తేదీలు

తొలి విడత సీట్ల చేటాయింపు: జూన్ 14, 2025.
రెండో విడత సీట్ల చేటాయింపు: జూన్ 21, 2025.
మూడో విడత సీట్ల చేటాయింపు: జూన్ 28, 2025.
నాలుగో విడత సీట్ల చేటాయింపు: జులై 4, 2025.
ఐదో విడత సీట్ల చేటాయింపు: జులై 10, 2025.
ఆరో విడత సీట్ల చేటాయింపు: జులై 16, 2025.

**బాసర ఆర్జీయూకేటీ అడ్మిషన్ నోటిఫికేషన్**

తెలంగాణలోని రాజీవ్ గాంధీ విజ్ఞాన, సాంకేతిక విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి బాసర్ ట్రిపుల్ ఐటీలో ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ బీటెక్ కోర్సుల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేశారు. తాజా నోటిఫికేషన్ ప్రకారం మే 31 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తారు. బాసర క్యాంపస్‌లో 1500 సీట్లు, మహబూబ్‌నగర్ క్యాంపస్‌లో 180 సీట్లు అందుబాటులో ఉన్నాయి. పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన గ్రామీణ పేద విద్యార్థులు జూన్ 21, 2025వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు.

# స్వతంత్ర శాస్త్రవేత్త డాక్టర్ ఆర్ఎస్ఎస్‌కు అగ్రి ఎక్సలెంట్ అవార్డు




పులివెందుల మేజర్ న్యూస్ తెలంగాణ రాష్ట్రానికి చెందినటువంటి నవ నిర్మాణ్ ట్రస్టు వారి ఆధ్వర్యంలో పులివెందులకు చెందిన స్వతంత్ర శాస్త్రవేత్త డాక్టర్ ఆర్ఎస్ఎస్ రీసెర్చ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఆర్ రామిశెట్టి శివశంకర్ కు ఏరువాక అగ్రి ఎక్సలెన్స్ అవార్డును ఆదివారం ప్రధానం చేశారు. హైదరాబాద్ నగరం లోని కొంపల్లి సుందర్ ఎడ్యుకేషనల్ అకాడమీ లో నవనిర్మాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఏరువాక అగ్రి ఎక్సెలెన్స్ అవార్డుల కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా ప్రముఖ సినీ నటుడు,మాజీ మంత్రి అయిన బాబుమోహన్ , ఎమ్మెల్యే కేపీ వివేకానంద, ప్రముఖ సినీ నటి, బిజెపి నాయకురాలు కవిత, హార్టికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ చక్రపాణి , నవ నిర్మాన్ ట్రస్ట్ ఫౌండర్ పొన్న రాంబాబు , బిగ్ బాస్ సెవెన్ విజేత పల్లవి ప్రశాంత్ ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో సినీ నటుడు, మాజీ మంత్రి బాబు మోహన్ మాట్లాడుతూ రైతులకు రైతంగానికి స్వతంత్రశాస్త్రవేత్త అయిన డాక్టర్ ఆర్ఎస్ఎస్ చేస్తున్న కృషిని ప్రశంసించారు అలాగే మిగిలిన అతిథులు కూడా రైతాంగానికి చేస్తున్న సేవలను ఎంతగానో కొనియాడారు. నవనిర్మాణ ట్రస్ట్ ఫౌండర్ పొన్న రాంబాబు మాట్లాడుతూ డాక్టర్ ఆర్ఎస్ఎస్ లాంటి స్వతంత్ర శాస్త్రవేత్తల అవసరం ఈ దేశానికి ఎంతో ఉందన్నారు. ఆయనను సత్కరించడం తమకు ఎంతో సంతోషాన్ని కలగజేసిందన్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత డాక్టర్ రామిశెట్టి శివశంకర్ మాట్లాడుతూ రైతులకు తాను చేస్తున్న సేవలను గుర్తించుకొని తనను అభిమానంతో పిలిపించి సన్మానించిన నవనిర్మాణ ట్రస్ట్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల లోనే కాకుండా దక్షిణ భారత దేశంలోని మిగిలిన రాష్ట్రాల్లో రైతులకు సేవ చేసేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలలో పలువురు ప్రముఖులు శాస్త్రవేత్తలు రైతు సోదరులు పాల్గొన్నారు.

# దువ్వూరులో ఏడుగురు పోలీసులు బదిలీ

దువ్వూరు, మేజర్‌న్యూస్: దువ్వూరు పోలీస్ స్టేషన్లో ఏడు మంది పోలీసులు బదిలీపై ఇతర ప్రాంతాలకు వెళ్ళగా, దువ్వూరు పోలీస్ స్టేషన్ కు ఎనిమిది మంది బదిలీ పై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న రామకృష్ణ, సురేష్, భారతి అచ్చయ్య నలుగురు ప్రొద్దుటూరుకు బదిలీపై వెళ్లారు. దేవప్రసాద్, రామ తులసి కడపకు బదిలీపై వెళ్లారు. శ్రీనివాసులు మైలవరం పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు. ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చిన వారిలో లక్ష్మీపతిరెడ్డి హెడ్ కానిస్టేబుల్, సిద్దయ్య హెడ్‌కానిస్టేబుల్, వీర భాస్కర్, రామమోహన్ , గంగరాజు వీరు 5 మంది ప్రొద్దుటూరు నుంచి దువ్వూరికి బదిలీపై రాగా క్రాంతి కుమార్, ఉదయ భాస్కర్ రాజుపాలెం పోలీస్ స్టేషన్ నుండి భాస్కర్ కాజీపేట నుంచి బదిలీపై రానున్నారు. శుక్ర, శనివారం నుంచి కొందరు బదిలీలపై వెళ్లగా, సోమవారం మిగతా వారు వెళ్ళనున్నారు. బదిలీపై వచ్చే వారు కూడా సోమవారం దువ్వూరు స్టేషన్లో విధుల్లో చేరడం జరుగుతుందని పోలీసు వర్గాలు తెలిపాయి.

# 11న రాజీవ్ మార్గ్‌లో పాత్రికేయులకు యోగా శిక్షణ : కలెక్టర్

కడప ప్రతినిధి - మేజర్ న్యూస్ కడపలోని రాజీవ్ పార్కు ఎదురుగా రాజీవ్ మార్గ్ లో ఈనెల 11వ తేదీన నిర్వహించే యోగా కార్యక్రమంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, డెస్క్ జర్నలిస్టులు పాల్గొనాలని కలెక్టర్ డా శ్రీధర్ చెరుకూరి ఆదివారం ఒక ప్రకటనలో పిలుపు నిచ్చారు. యోగాంధ్ర- 2025" మాసోత్సవాల్లో భాగంగా మే 21 నుండి జూన్ 21 వరకు నెల రోజుల పాటు జరిగే యోగా శిక్షణా కార్యక్రమాల్లో భాగంగా ప్రత్యేకించి జూన్ 11వ తేదీ బుధవారం ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు ప్రింట్ అండ్ ఎలెక్ట్రానిక్ మీడియా, డెస్క్ జర్నలిస్టులకు యోగా కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలకు సంబంధించిన జర్నలి స్టులు, డెస్క్ జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు హాజరై అంతర్జాతీయ యోగా మాసోత్సవ వేడుకలను విజయవంతం చేయా లన్నారు. ప్రతిఒక్కరూ యోగా ఆవశ్యకతను తెలుసుకుని ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలన్నారు.

# జిల్లా సాహిత్య రథసారథి 'గానుగపెంట'

## ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి




కడప టౌన్ మేజర్ న్యూస్: మన జిల్లాలో వేల సాహిత్య సభలు నిర్వహించడమే కాకుండా వేలాది సాహితీ మిత్రులను సత్కరించిన ఘనత కూడా ఒక్క గానుగపెంట హనుమంతరావుకే దక్కుతుందని వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. ఇటీవల ఆయనకు తిరుపతి స్విమ్స్ హాస్పిటల్ లో ప్రోస్టేట్ ఏన్ లాడ్మెంట్ సర్జరీ విజయవంతంగా జరిగి కడపకు వచ్చిన సందర్భంగా వైయస్సార్ జిల్లా రచయితల సంఘం, ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం వారు ఆదివారం స్థానిక పెన్షనర్స్ కార్యాలయంలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ విద్వాన్ గానుగపెంట హనుమంతరావు 2000 లో భాగ్యలక్ష్మి పౌండేషన్, 2004లో మొల్ల సాహిత్య పీఠం ఏర్పాటుచేసి అనేక సాహిత్య కార్యక్రమాలు నిర్వహిం చడమే కాకుండా సృజన శతకం, నందలూరు బౌద్ధారామం- సౌమ్య నాధుని దివ్యధామం, తెలుగు వెలుగులు, అభినవ భువన విజయం, మహిళా స్ఫూర్తి - మొల్ల, హనుమద్ వికాసం రచనలు చేశారని, ఆయన చేసిన సాహిత్య సేవలకు 2009లో అప్పటి రాష్ట్రపతి కె.ఆర్ నారాయణన్ చేతుల మీదుగా పండితరత్న బిరుదు, 2005లో అప్పటి ప్రధానమంత్రి ఏబి వాజ్ పాయ్ చేతుల మీదుగా జాతీయస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం, 2025లో ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ఉగాది పురస్కారం అందుకున్నారన్నారు. పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, ఎన్.రామ్మూర్తినాయుడు మాట్లాడుతూ మూడు రాష్ట్రాల గవర్నర్లతో జీవిత సాఫల్య పురస్కారం అందుకున్న ఘనత హనుమంతరావుకే దక్కుతుందని, ఆయన సంపూర్ణ ఆరోగ్యవంతులై మనందరి మధ్యకు రావడం సంతోషమన్నారు. ఈ సందర్భంగా గానుగపెంట హనుమంతరావును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పెన్షన్స్ అసోసియేషన్ కోశాధికారి నూనెనగేష్, ఉపాధ్యక్షులు తుపాకుల నారాయణ, కార్యదర్శి సుబ్బరాయుడు, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు లింగమూర్తి, ఉపాధ్యక్షులు అంజి బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద నాగరాజు, భాగ్యలక్ష్మి పౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి గానుగ పెంట మనోజ్ కుమార్,వైయస్సార్ జిల్లా రచయితల సంఘం కార్యవర్గ సభ్యులు డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరా చారి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్, ప్రసిద్ధ రంగస్థల కళాకారుడు మధుబాబు, ప్రసాద్,రమణమూర్తి పాల్గొన్నారు.

# జర్మనీలో భారతదేశం తరుపున ప్రాతినిధ్యం



ప్రాతినిధ్యం వహిస్తున్న హరీష్ కుమార్ ను ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ డైరెక్టర్ ఏవీఎస్ కుమారస్వామి గుప్తా, పవర్ లిఫ్టింగ్ కోచ్ బాల గోవిందు తివారీ హర్షం వ్యక్తం చేశారు.


వేంపల్లె మేజర్ న్యూస్: ఆర్జీయూకేటీ పరిధిలోని ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీలో చదివిన పూర్వపు విద్యార్థి భోగం హరీష్ కుమార్ వరల్డ్ ఓపెన్ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు భారతదేశం తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ఈనెల 11వ తేదీన జర్మనీలోని కెమ్నిట్జ్ లో వరల్డ్ ఓపెన్ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ కు చెందిన భోగం హరీష్ కుమార్ 83 కిలోల ఓపెన్ విభాగంలో పాల్గొనున్నారు. దీంతో భారతదేశం అంతట పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులు హరీష్‌కుమార్ నుండి అద్భుత ప్రదర్శన కోసం ఎదురుచూస్తున్నారు. ఈ పోటీలలో పాల్గొన్ని మంచి ప్రతిభను సాధించి మాతృభూమికి అవార్డులతో తిరిగి రావాలని కోరుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్ తరపున

# అంకాలమ్మ తల్లి దర్శించుకున్న ఎంపీ



సింహాద్రిపురం మేజర్ న్యూస్ సింహాద్రిపురం మండలం అంకాలమ్మ గూడూరు లో "అంకాలమ్మ తల్లి " ని పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించే అమ్మవారి ఆశీ స్సులు అందుకున్నారు . ఈ కార్యక్రమంలో భాగంగా అంకాలమ్మ గూడూరు మండలంలో వైకాపా నాయకులతో కలిసి పలు విష యాల ను చర్చిస్తూ గ్రామంలో ఉన్న వైకాపా నాయకుల వయోవృద్ధులను ఆప్యాయంగా పలకరించి వారి కష్టనష్టాల గురించి అడిగి తెలుసు కున్నారు. అనంతరం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్య్ర కమంలో సింహాద్రిపురం మండలం వైకాపా నాయకులు శ్రీకాంత్ రెడ్డి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్య నేర్చుకో తలరాత మార్చుకో



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: పట్టణంలోని సైదాగారి వీధిలో ఆదివారం విద్యార్థులకు బడిలో చేర్పిస్తాం అనే నినాదాన్ని విద్యార్థి తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేస్తూ విద్యార్థులు చదువుకుంటే వారి తలరాత మారుస్తుందని విద్య నేర్చుకోతలరాత మార్చుకో అనే నినాదంతో తల్లిదండ్రులకు మరియు పిల్లలకు క్లుప్తంగా వివరిస్తూ ర్యాలీ నిర్వహించారు. ముఖ్యంగా విద్యార్థులు బడి ఈడు పిల్లలకు సర్వే చేసి విద్యార్థులను ప్రభు త్వ పాఠశాలలో చేర్పించడానికి ఎంపీజే కృషి చేస్తుందని తల్లిదండ్రులకు తెలిపారు. ఎంపీజే మాజీ అధ్యక్షులు ఎస్పి ముక్తియార్, గౌస్లాజం, షఫీ, అహ్మద్, హుస్సేన్ భాషను సత్కరించారు. ఎంపీజే రాయలసీమ ఇంచార్జి ఎండి అయూబ్ ఖాన్, పట్టణ అధ్యక్షులు హుస్సేన్ భాష, ఎంపీజే జిల్లా నాయకులు ఎస్పీ ముక్తియార్, విశ్రాంత ఉపాధ్యాయులు గౌస్ లాజం, శాంతినికేతన్ కరస్పాండెంట్ షఫీ అహ్మద్, ఎంపీజే ఉపాధ్యక్షులు నజీర్ అహ్మద్, మీడియా కార్యదర్శి అస్లాం, సభ్యులు యూసుఫ్, ఫరాన్, సోహెల్ పాల్గొన్నారు.

# నటీనటుల కోసం శ్రావణ్ కుమార్ నేతృత్వంలో ఆడిషన్స్




పులివెందుల మేజర్ న్యూస్ శ్రీ నటరాజ లక్ష్మీనరసింహ మూవీస్ ఆధ్వర్యంలో నిర్మించబోవు విద్య దీపం పేరుతో రానున్న మూవీ చిత్రానికి నటీనటుల కోసం శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో పులివెందులలోని గవర్నమెంట్ ఉమెన్స్ జూనియర్ కాలేజీలో ఆదివారం ఆడిషన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా పలువురు నటీనటులు వారి ప్రావీణ్యతను చూపిస్తూ ఆడిషన్స్‌లో పాల్గొన్నారు. ఆడిషన్స్ లో సెలెక్ట్ అయిన వారిని త్వరలో ఈ నెలలో నిర్మించబోవు మూవీలో అవకాశాలు ఉంటాయని తెలియజేస్తూ పత్రిక ముఖ్యంగా వారు మాట్లాడుతూ విద్యాదీపం " పేరుతో సినిమా నిర్మించనున్నామని శ్రవణ్ కుమార్ ఎస్.కె కథ, రచయిత, దర్శకత్వ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇందులో ముత్తుమల లోకేష్ హీరో( సఖి హీరో) సావిత్రి కృష్ణ హీరోయిన్(సినిమా పిచ్చోడు) పల్లవి హీరయిన్ శ్రీను శ్రీపతి, రాఘ వేంద్ర, మురళి, చంద్రమోహన్ రెడ్డి, పులివెందుల హరి, రాము, పఠాన్, భాష,ప్రధాన పాత్రలోనటించనున్నారు,మిగతా పాత్రలకోసం ఆడిషన్స్ పులివెందులలోని గవర్నమెంట్ ఉమెన్స్ జూనియర్ కాలేజ్ జరుగుతున్న నేపథ్యంలో పలువురు నటీనటులు హాజరయ్యి ఆడిషన్స్ లో పాల్గొన్న వారిని సెలెక్ట్ చేసి సినిమాలోకి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆడిషన్స్ గ్రాండ్ సక్సెస్ చేసిన ప్రతీ ఒకరికి ధన్యవాదాలు తెలియజేశారు కార్యక్రమంలో నటరాజ లక్ష్మీనరసింహ మూవీస్ టీం పాల్గొన్నారు